ఈనాడు
కర్నూలు
గురువారం 17 ఆగస్టు 2017 | 16 పేజీలు

తెదేపాకు పోటీ లేదు.. ఏదీ రాదు

▸▸ ప్రతిపక్షం కుట్రలు, కుతంత్రాలు నిలవవు

▸▸ అమ్మ పాలు తాగి అన్యాయం చేసినవారికి గుణపాఠం చెప్పాలి

▸▸ ఉప ఎన్నిక ప్రచారంలో బాలయ్య



నంద్యాల ప్రచారంలో బాలయ్య, చరవాణుల్లో బంధిస్తున్న అభిమానులు

నంద్యాలవాసులకు అభివాదం చేస్తున్న బాలకృష్ణ

నంద్యాల, ఆళ్లగడ్డ గ్రామీణ, శిరువెళ్ల, న్యూస్‌టుడే: తెదేపాకు పోటీ ఏదీ లేదని, అసలు పోటీకి ఏదీ రాదని సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. బుధవారం ఆయన నంద్యాల పట్టణంతో పాటు మండలంలోని కానాల, గోస్పాడు మండలంలోని ఎం.చింతకుంట, జూలేపల్లె, పసరపాడు, గోస్పాడు, జిల్లెల్ల, కానాలపల్లె, దీబగుంట్ల రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ సినీ నటుడిలా కాకుండా హిందూపురం ఎమ్మెల్యేగా మీ వద్దకు వచ్చానన్నారు. నందమూరి తారకరామారావు బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత బేధాలు లేకుండా అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయడం ఒక చంద్రబాబుకే (మిగతా 2లో)

రాజకీయ ప్ర'తాపం'

☛ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రతాపరెడ్డి సమావేశం

☛ వేడెక్కిన రాజకీయం


☛ నంద్యాలలో మారనున్న సమీకరణాలు



నంద్యాల, న్యూస్‌టుడే: ఎవరూ ఊహించని పరిణామం. అందరిలోనూ విస్మయం. తెదేపాలో ఆనందం, వైకాపాలో ఆందోళన. నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో కాక మీదున్న రాజకీయం బుధవారం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే గంగుల ప్రతాపరెడ్డి తెదేపాలో చేరనున్నారన్న ప్రచారం జిల్లా రాజకీయాల్లో పెను కలకలం రేపింది. బుధవారం సాయంత్రం ఆయన మంత్రి అచ్చెన్నాయుడితో కలిసి అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమవ్వడం కొత్త సమీకరణాలకు తెరదీసింది.

1978లో ఎమ్మెల్యేగా రాజకీయ జీవితం ప్రారంభించిన గంగుల ప్రతాపరెడ్డి తొలిసారిగా శాసనసభలో అడుగు పెట్టారు. తండ్రి గంగుల తిమ్మారెడ్డి మరణంతో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన పోటీ చేసి (మిగతా 2లో)

ఆకర్ష.. ఆకర్ష



▸▸ ఓటర్లను తమవైపు మలుచుకునేందుకు మల్లగుల్లాలు

▸▸ గ్రామాలు, వార్డుల్లో సమస్యలకు పరిష్కారం

▸▸ గంపగుత్తగా ఓట్లు పడేలా తాయిలాలు

▸▸ ఇవీ నంద్యాల ఉప పోరులో సిత్రాలు

కర్నూలు

నంద్యాల ఉప ఎన్నిక పోరు రసవత్తరంగా మారింది. ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన పార్టీల ఫీట్లు అన్నీఇన్నీ కావు. ఓటర్లను తమవైపు మలుచుకునేందుకు కొత్త పంథా ఎంచుకున్నారు. వార్డో.. కాలనీనో.. గ్రామమో వెళ్లి అక్కడి ప్రధాన సమస్యను పరిష్కరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మరికొందరు ఆ సమస్య పరిష్కారానికి హామీ ఇస్తున్నారు. ఇంకో అడుగు ముందుకు వేసి దేవస్థాన కమిటీల ప్రతినిధులతో మాట్లాడుతున్నారు. నూతన దేవాలయం లేదా భూమి ఇచ్చేలా.. కాదు కాదు ఇచ్చి వారికి సంబంధించిన ఓట్లను ఆకర్షిస్తున్నారు. అంతేకాదు వ్యవసాయానికి సాగునీటి సమస్యల పరిష్కారానికి కర్షకులను ఆకర్షించేందుకు హామీల వర్షం కురిపిస్తున్నారు. చోటామోటా నాయకులను తాయిలాలతో కట్టిపడేసి వాళ్ల పరిధిలోని ఓట్లు పక్కకుపోకుండా జాగ్రత్త పడుతున్నారు.



ఇదిగో ఇలా...

☛ వైకాపా అధినేత జగన్ పాండురంగాపురంలో రోడ్‌షోలో భాగంగా పర్యటించినప్పుడు బాపూజీ నగర్‌లోని ఎస్సీలకు నీటి సౌకర్యం లేదని... దాతలు ముందుకొచ్చి ఒక ఎకరా పొలం ఇస్తే చెరువు తవ్వించి అందులో కేసీ కెనాల్ నీటిని నింపి సమస్య పరిష్కరిస్తామని (మిగతా 2లో)



కళ్లు చెదిరే వేతనాలు

ప్రభుత్వ శాఖలన్నింటికన్నా విద్యుత్తు శాఖ ఉద్యోగులకు జీతం చాలా ఎక్కువ. కలెక్టర్ జీతం సైతం వీరి ముందు దిగదుడుపే..! పదవీ విరమణకు దగ్గరగా ఉన్న విద్యుత్తు శాఖ ఎస్ఈ నెలకు సుమారు రూ.2.20 లక్షల వరకు వేతనం పొందుతున్నారు. చివరకు అటెండర్ కూడా రూ.లక్ష వరకు అందుకుంటున్నారు. బుధవారం ఏసీబీకి దొరికిన లైన్ ఇన్‌స్పెక్టర్ నెలకు రూ.90,000 వరకు వేతనం పొందుతున్నారు. ఇలా జీతం పొందుతూ అమ్యామ్యాలు అంతకు రెట్టింపు పొందుతున్నట్లు వీరిపై ఆరోపణలు ఉన్నాయి.

విస్తుపోయే వసూళ్లు

ఇంటికి విద్యుత్తు సర్వీసుకు రూ.1000, త్రీఫేస్ మీటర్ ఏర్పాటుకు రూ.2000, వ్యవసాయ సర్వీసుకు రూ.20,000 విద్యుత్తు స్తంభానికి రూ.10,000 విద్యుత్తు నియంత్రికకు రూ.లక్ష వరకు ఇచ్చుకోవాల్సి వస్తోందని బాధితులు బహిరంగంగానే వాపోతున్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ, రుద్రవరం, చాగలమర్రి, మహానంది, బనగానపల్లె, బండిఆత్మకూరు, శిరువెళ్ల మండలాల్లో ఇది మరింత అధికమని.. ఎమ్మిగనూరు, గోనెగండ్ల, మంత్రాలయం, దేవకొండ, మిడుతూరు, నందికొట్కూరు విభాగాల్లో లంచాల పర్వం ఎక్కువగా ఉన్నట్లు ఆ శాఖ ఉద్యోగులే చెబుతున్నారు. కర్నూలు డివిజన్‌లో ఇద్దరు విభాగాల అధికారులు లంచాల కోసం వినియోగదారులను వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు అధికంగా ఉన్నాయి. కథనం 6

విద్యుత్తు.. అవినీతికి నిలువెత్తు

☛ ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్‌స్పెక్టర్

☛ కనెక్షన్ మంజూరు నివేదిక ఇచ్చేందుకు రూ.6 వేల డిమాండు



ఏసీబీకి దొరికిపోయిన లైన్‌ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్

కర్నూలు నేరవిభాగం, జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: అవినీతి నిరోధక శాఖ వలకు మరో అవినీతి విద్యుత్తు శాఖ చేప చిక్కింది. కర్నూలు నగరంలోని ఏపీఎస్‌పీడీసీఎల్ సహాయ ఇంజినీర్ కార్యాలయంలో లైన్ ఇన్‌స్పెక్టర్ పి.ప్రభాకర్ రూ.6,000 లంచం తీసుకొంటూ బుధవారం ఏసీబీకి దొరికిపోయిన ఘటన సంచలనంగా మారింది. స్థానిక ఆదిత్య నగర్‌కు చెందిన దూదేకుల ఇలియాస్ బాషా తన నూతన వెల్డింగ్ దుకాణానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్ కోసం ఈనెల 8న దరఖాస్తు చేశారు. ఇతను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను తన పైఅధికారి అయిన (మిగతా 2లో)

ఆకర్ష.. ఆకర్ష

(మొదటిపేజీ తరువాయి) హామీ ఇచ్చారు. అదే జరిగితే ఓటర్లు తమవైపు తిరిగే అవకాశం ఉంటుందని స్థానిక నాయకుడు జగన్ దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

☛ క్రాంతి నగర్‌లోని ముస్లింలకు ఐదున్నర సెంట్ల స్థలం, మసీదు నిర్మాణానికి ఓ పార్టీ రూ.8 లక్షలు ప్రకటించింది. ఆ గ్రామ సర్పంచి రూ.2 లక్షలు, స్థానిక ముస్లిం నాయకుడు రూ.1.50 లక్షలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. దీంతో ఆ కాలనీలోని 400-500 ముస్లిం ఓట్లు ఆ పార్టీ అభ్యర్థికి వేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

☛ ఇదే క్రాంతినగర్‌లో యాదవులు గతంలో ఓ పార్టీకి ఓట్లు వేశారు. ఎంపీటీసీ సభ్యుడు కూడా ఆ పార్టీ నాయకుడే. ఈ ఉప ఎన్నికలకు యాదవుల సంఘం బొమ్మల సత్రం, క్రాంతినగర్ వాసులు సమావేశమై పద్మావతి నగర్‌లో ఏడు సెంట్ల స్థలం కేటాయించిన పార్టీకే ఓటు వేసేందుకు సిద్ధమయ్యారు.

పట్టణంపై దృష్టి

ప్రస్తుత నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు 2,18,858 మంది కాగా... పట్టణంలో 1,42,628 మంది ఉన్నారు. దీంతో నంద్యాల టౌన్‌పై ఇరుపార్టీలు దృష్టి కేంద్రీకరించాయి. 42 వార్డుల్లో ఎవరి పంథాలో వారు చోటా నాయకులు, ఓటర్లను ఆకర్షించేలా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే తెదేపా అభివృద్ధి మంత్రం వార్డువార్డులా తీసుకెళ్లారు. నంద్యాల పట్టణంలోని రహదారుల విస్తరణ, శాశ్వత మంచి నీటి పరిష్కారం, 13 వేల మంది పేదలకు ఇళ్లు వంటి కీలక పనులు ఎక్కువ ఓటర్లున్న పట్టణంలో అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నంద్యాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని ప్రచారాల్లో ఘంటాపథంగా చెబుతున్నారు. వార్డుల బాధ్యతలు నిర్వరిస్తున్న ఎమ్మెల్యేలు ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజల మనసుల్లో నాటుతున్నారు. మరోవైపు వైకాపాకు ఓటు వేస్తే చంద్రబాబు చేస్తోన్న అభివృద్ధి ఆగదని... తనకు నంద్యాల అభివృద్ధి పూర్తిగా వదిలేయాలంటూ జగన్ రోడ్ షోలలో పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్నారు. నవరత్నాలతో ప్రతి పేదవాడికి మంచి జరుగుతుందన్న మంత్రాన్ని జపిస్తున్నారు.

చోటా...చూపు మారకుండా

నంద్యాల పట్టణ ఓటర్లు జారిపోకుండా వారికి సంబంధించిన మతపెద్దనో...చోటా నాయకుడినో.. ఇంటిపెద్దనో.. కౌన్సిలర్‌లనో తాయిలాలతో పార్టీలు ఆకర్షిస్తున్నాయి. చోటా నాయకులకైతే ప్రత్యేక కార్లు ఏర్పాటుచేసి పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేలా చూస్తున్నాయి. పైగా ప్రచారాలకు మనుషులను కూర్చే బాధ్యత ఇస్తుండటంతో కాస్త డబ్బులు వెనకేసుకునే అవకాశాలు వస్తున్నాయి. చోటామోటా నాయకుల కనుసన్నల్లో ఉన్న ఓటర్లకు రేపోమాపో డబ్బులు పంచే కార్యక్రమం సైతం వారికే అప్పగించే అవకాశం లేకపోలేదు. దీంతో ఓటర్లు పక్క పార్టీలోకి వెళ్లే అవకాశం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇక పెద్దకుటుంబం ఉన్న ఇంటి పెద్దలతో ఓట్లు వేసేందుకు వారికి కావాల్సిన పనులను, డబ్బులను పెద్ద మొత్తంలో అందిస్తున్నట్లు సమాచారం. మత పెద్ద అయితే వారి దేవాలయ సమస్యల పరిష్కారానికి ఒక హామీ దొరికితే చాలు భక్తి ఓట్లు ఆ పార్టీ వైపే అన్న తీరున ఉంది. ఇలా నంద్యాల ఉప ఎన్నిక పోరులో ఎన్నో సిత్రాలు చోటుచేసుకుంటున్నాయి.

రాజకీయ 'ప్రతాపం'

(మొదటిపేజీ తరువాయి) గెలుపొందారు. తర్వాత 1985 లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. 1991లో నంద్యాల లోక్‌సభ స్థానానికి పోటీ చేసి అప్పట్లో రాష్ట్రంలోనే రెండో అత్యధిక మెజార్టీ సాధించారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు కోసం ఈ సీటును ఆయన త్యాగం చేశారు. తర్వాత 1992లో ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఎంపికయ్యారు. తిరిగి రెండు దఫాలుగా నంద్యాల ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. కొంత కాలం భాజపాలో చేరి జల ఉద్యమాల్లో పాల్గొన్నారు. మళ్లీ 2004లో కాంగ్రెస్‌లో చేరి ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఎన్నికలకు కొన్ని రోజుల ముందు మాత్రమే నియోజకవర్గానికి వచ్చి ఎన్నికల్లో పోటీ చేయడం విశేషం. అయినా ప్రజలు ఆయనను 10వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలిపించారు. 2009 సాధారణ, 2012 ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

ఒకే ఒరలో భూమా -గంగుల

రాష్ట్రంలోనే అత్యంత ఫ్యాక్షన్ ప్రభావం ఉన్న నియోజకవర్గంలో ఏదైనా ఉందంటే అది ఆళ్లగడ్డగానే చెప్పుకోవాలి. ఇక్కడ భూమా-గంగుల వర్గాలుగా విడిపోయి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాలు కొనసాగించేవారు. ఇరువర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో తర్వాత ఆయన సోదరుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి తెదేపా అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రహదారి ప్రమాదంలో శోభానాగిరెడ్డి మృతి చెందారు. అయినా బ్యాలెట్ పేపర్లో ఆమె పేరును అలాగే ఉంచి ఎన్నికలు జరిపారు. ఈ ఎన్నికల్లో గంగుల ఓడిపోయారు. శోభానాగిరెడ్డి మృతితో భూమా అఖిల ప్రియ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూమా నాగిరెడ్డితో కలిసి ఆమె కూడా తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ నిర్ణయంతో కొంతకాలం పాటు భూమా-గంగుల వర్గాలు తొలిసారిగా ఒకే పార్టీలో ఉంటూ రాజకీయం చేశారు. తర్వాతి పరిస్థితులను సర్దుకోలేని గంగుల ప్రభాకర్‌రెడ్డి వైకాపాలో చేరారు. వెంటనే జగన్ ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఈ ఎంపిక జరిగిన కొన్ని రోజులకే భూమా నాగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. భూమా కుటుంబంలో పెద్దగా మంత్రి అఖిల ప్రియ వ్యవహరిస్తున్న తరుణంలో గంగుల ప్రతాపరెడ్డి తెదేపాలో చేరనున్నారన్న వార్తలు మరోసారి ఈ రెండు కుటుంబాలు ఒకే పార్టీలో కొనసాగేందుకు రంగం సిద్ధమయినట్లేనని చెప్పవచ్చు

సోదరుల మధ్య విభేదాలు బహిర్గతం

గంగుల ప్రతాపరెడ్డి తెదేపాలో చేరేందుకు ముఖ్యమంత్రిని కలిసిన సమయంలో ఆయన సోదరుడు గంగుల సుదర్శన్‌రెడ్డి, కుమారులు ఫణికృష్ణారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, తెదేపా యువనేత శ్రీనివాసరెడ్డి, ఆయన తండ్రి సీపీ రామకృష్ణారెడ్డి తప్ప ఎవ్వరూ లేకపోవడం గమనార్హం. గంగుల చంద్రబాబును కలిసే విషయమై స్థానిక నాయకులకు సమాచారం లేకపోవడం గమనార్హం. కలయిక విషయంపై తమతో పెద్దాయన(గంగుల ప్రతాపరెడ్డి) చర్చించలేదని వారు పేర్కొంటున్నారు.

గోస్పాడుపై ప్రభావం చూపేనా

ప్రస్తుతం నంద్యాల అసెంబ్లీలో భాగమైన గోస్పాడు మండలంలో మొదటి నుంచి గంగుల కుటుంబానికి కంచుకోట లాంటిది. ఈ మండలంలో ప్రతి ఎన్నికల్లోనూ గంగుల కుటుంబానికి ఆధిక్యత లభించేది. గంగుల కుటుంబానికి ఇక్కడ నేతలతో బంధుత్వాలు, పరిచయాలు ఉన్నాయి. గంగుల ప్రతాపరెడ్డి నిర్ణయం కచ్చితంగా ఎన్నికలపై ప్రభావం చూపుతుంది. 2004లో గంగుల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గోస్పాడు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కాలనీలు నిర్మించారు. నంద్యాల పట్టణంలోనూ గంగులకు ఉన్న పరిచయాలు తెదేపాకు అనుకూలంగా మారే అవకాశం ఉంది.

ప్రతాపరెడ్డి తెదేపా చేరుతున్నట్లు సాయంత్రం మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగినా ముఖ్యమంత్రితో సమావేశం తర్వాత ఎలాంటి ప్రకటన వెలువడకపోవడం కొసమెరుపు.

తెదేపాకు పోటీ లేదు.. ఏదీ రాదు

(మొదటిపేజీ తరువాయి) సాధ్యపడిందన్నారు. తాను నటించిన గౌతమీపుత్ర శాతకర్ణి చిత్రంలోని డైలాగ్‌లు చెప్పి జనాలను అలరించారు. కులాలను తెలియజేసే ఒక డైలాగ్‌ను చెప్పి తెదేపా కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షం కుల, మతాల పేరిట జనాలను విడదీసే ప్రయత్నం చేస్తోందన్నారు. నంద్యాలకు ఎన్నడూ లేని రీతిలో రూ.1300 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇప్పటికే చామ కాల్వ పూడికతీతకు రూ.3 కోట్లు, కుందూనది పైన రెండు వంతెనల నిర్మాణానికి రూ.3 కోట్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు 13 వేల ఇళ్లు మంజూరు చేయించారన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.950 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అన్ని రంగాల్లో తెదేపా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంటే ప్రతిపక్షం కుట్రలు, కుతంత్రాలు పన్నుతోందన్నారు. నంద్యాలలో కీలక నేతలైన భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి తనపై ఎంతో ఆదరాభిమానాలను చూపారని గుర్తు చేశారు. భూమా అంటే ధీమా అనే రీతిలో ఆయన ఎదిగారన్నారు. తెదేపాలో ఉన్నత స్థానాలను అధిరోహించిన నేతలు తల్లి పాలు తాగి విషం చిమ్మినట్లుగా పార్టీని వీడారన్నారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే సైకిల్ గుర్తుకి ఓటు వేయాలన్నారు. ఈ అంశాలను ప్రజలు దృష్టిలో ఉంచుకుని తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సినీ హాస్యనటుడు వేణుమాధవ్ మాట్లాడుతూ బాలకృష్ణ అభిమాన సంఘం కార్యదర్శి అయిన జగన్మోహన్ రెడ్డి తెదేపాకు విస్తృత ప్రచారం చేస్తున్నారని, తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మంత్రులు భూమా అఖిల ప్రియ, ఆదినారాయణ రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు ఛైర్మన్ బి.వి.రామిరెడ్డి, తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా మౌనిక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు.. అవినీతికి నిలువెత్తు

(మొదటిపేజీ తరువాయి) ఈఈకి ఇచ్చేందుకు మొదట రూ.7,000 డిమాండ్ చేశారు. బతిమాలగా రూ.6,000 ఇవ్వాలని స్పష్టం చేయడంతో బాధితుడు మంగళవారం ఏసీబీ కార్యాలయాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరుకు బుధవారం ఉదయం కార్యాలయానికి వెళ్లి ప్రభాకర్ చేతిలో రూ.6,000 పెట్టగానే మాటేసిన ఏసీబీ డీఎస్పీ జయరామరాజు, సిబ్బంది దాడిచేసి పట్టుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడిని గురువారం కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ వెల్లడించారు. దాడిలో ఏసీబీ సీఐ తేజేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నడిగడ్డలో ఉద్రిక్తత

☛ **వైకాపా, తెదేపా శ్రేణుల మోహరింపు, వాగ్వాదం**

☛ **పోలీసుల బలగాల రాకతో సద్దుమణిగిన గొడవ**

నంద్యాల (నందికొట్కూరు, గడివేముల), న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలు వేడెక్కుతున్నాయి. ప్రచారం తారస్థాయికి చేరడంతో ఉత్కంఠ, ఉద్రిక్తతలు నెలకొంటున్నాయి. బుధవారం నంద్యాలలోని పీఆర్‌నగర్, నడిగడ్డ ప్రాంతంలో వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా స్వల్ప ఘర్షణ జరిగింది. ఇరుపార్టీల శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సకాలంలో పోలీసు బలగాల రంగప్రవేశంతో పరిస్థితి సద్దుమణిగింది. వైకాపా అధ్యక్షుడు వై.ఎస్.జగన్ చింతరుగు కూడలిలో రోడ్‌షో ముగించుకొని నడిగడ్డ ప్రాంతంలో ప్రవేశించే సమయంలో స్థానిక తెదేపా కార్యాలయం ముందు ఆపార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఉన్నారు. వైకాపా కార్యకర్తలు తెదేపా కార్యాలయం ఎదుట బాణాసంచా పేల్చేందుకు ప్రయత్నిస్తుండగా ఆపార్టీ కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు. దీంతో



వైకాపా కార్యకర్తలు, తెదేపా కార్యకర్తలతో వాగ్వాదం

రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పరిస్థితి అదుపు తప్పి ఘర్షణగా మారే సూచనలు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమయ్యింది. సకాలంలో పోలీసులు ప్రత్యేక బలగాలతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. తెదేపా శ్రేణులను పక్కనే ఓ కాలనీలోకి పంపించి వేసి అక్కడే మోహరించారు. కొందరు తెదేపా కార్యాలయం వద్ద గస్తీగా ఉన్నారు. వై.ఎస్. జగన్ రోడ్‌షో అక్కడి నుంచి వెళ్లే వరకు పోలీసులు జాగ్రత్తగా పర్యవేక్షించారు. జగన్ కాన్వాయి కారు దిగి కాలనీలో కొంత దూరం కాలినడకన స్థానికులను పలకరిస్తూ, కరచాలం చేస్తూ ప్రచారం కొనసాగించారు. అక్కడి నుంచి జగన్ ర్యాలీ వెళ్లేదాక ఏం జరుగుతుందోనని కాలనీ వాసులు ఆందోళనతో గడిపారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగలేదు. స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



నడిగడ్డలో పోలీసు బలగాలు

కాపులపై కపట ప్రేమ



మాట్లాడుతున్న వంగవీటి రాధా

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులపై కపట ప్రేమ చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా, కిలారి రోశయ్య విమర్శించారు. తానా అంటే తందానా అనే బృందంతో సమావేశం పెట్టి కొత్త నాటకానికి తెర లేపారని వారు ఆరోపించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపులు రిజర్వేషన్లు కోరుకోవడం లేదని సీఎం చిలక పలుకులు పలుకుతున్నారని ఆరోపించారు. అధికారంలోకి రాక ముందు కాపులను బీసీల్లో చేరుస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు ఎందుకు అనుమతి ఇవ్వలేదో చెప్పాలన్నారు. కాపులను అరెస్ట్ చేసి ఎందుకు బైండోవర్ చేస్తున్నారో తెలపాలన్నారు.


నాగుపామును పట్టుకున్న బాషా

ఆదోని పట్టణంలో నాగుపాము కలకలం

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే : ఆదోని పట్టణ నడిబొడ్డున ఉన్న సాయిబాబానగర్‌లో నాగుపాము బుధవారం కలకలం సృష్టించింది. అర్బన్ ఆరోగ్య కేంద్రం సీవో మల్లికార్జున విధులు ముగించుకుని కాలనీలోని తన ఇంట్లోకి వెళుతుండగా గుమ్మం వాకిలికి అడ్డుగా ఆరు అడుగులకుపైగా ఉన్న నాగుపాము కనిపించింది. వెంటనే ఇంట్లో టీవీ చూస్తున్న తన వారికి తెలిసేలా కేకలేయడంతో వారు విషయం తెలుసుకుని తలుపులు వేసేశారు. దీంతో పాము స్నానం గది వద్దకు చేరుకుంది. వైఎంకే కాలనీలో పాములు పట్టే బాషాకు సమాచారం ఇవ్వగా ఆయన పామును పట్టుకుని ఊరి చివర వదిలేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జనావాసాల మధ్య పాము రావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నేడు ఆర్‌యూ పీజీ కోర్సులకు స్పాట్ ప్రవేశాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయంలోని వివిధ పీజీ కోర్సుల ప్రవేశాలకు స్పాట్ మంత్రణం గురువారం ఉదయం 9 గంటల నుంచి స్థానిక ఆర్‌యూ వెబ్‌కౌన్సెలింగ్ భవనంలో జరుగుతుందని పీజీసెట్ కన్వీనర్ సీవీ కృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎలక్ట్రానిక్స్, స్టాటిస్టిక్స్, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్సు, డేటాసైన్సు, జువాలజి, బోటనీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, మధ్యాహ్నం ఆంగ్లం, తెలుగు, అర్థశాస్త్రం, ఎడ్యుకేషన్, కామర్స్ సబ్జెక్టులకు ప్రవేశాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. జువాలజీ, బోటనీ సబ్జెక్టుల్లో పీజీసెట్ అర్హత సాధించిన అభ్యర్థులకు బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ.. ఫిజిక్స్ సబ్జెక్టుల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఎంఎస్సీ ఎలక్ట్రానిక్స్‌లో ప్రవేశం పొందే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వెంటనే కోర్సు రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

భక్తుల రద్దీ సాధారణం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. రద్దీ తక్కువగా ఉండడంతో ఉచిత, శీఘ్రదర్శనం త్వరగా అవుతోంది. వసతి గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. శుక్రవారం నుంచి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 22వ తేదీతో శ్రావణమాసం ముగియనుండడంతో భక్తుల రద్దీ పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

నేడు ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ పూజలు

శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలో గురువారం నూతన ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ పూజలు జరుగనున్నాయి. వృద్ధమల్లికార్జునస్వామి ఆలయం వద్ద సంప్రోక్షణ పూజలను ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించనున్నారు. ఒక దాత పంచలోహాలతో ఈ ఉత్సవమూర్తులను తయారు చేయించారు. మరో దాత ఏర్పాటు చేసిన స్వామి అమ్మవార్ల గర్భాలయ, అంతరాలయ బంగారు కవచం ఏర్పాట్లు పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఆలయాలు స్వర్ణకళతో ఆధ్యాత్మికతను రెట్టింపు చేస్తున్నాయి.

పొదుపు మహిళ.. ఉద్యానవన కళ

- జిల్లాలో పదివేల ఎకరాల్లో పండ్లతోటల సాగు


పండ్ల మొక్కలు నాటుతున్న పొదుపు మహిళలు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: చిన్న, సన్నకారు రైతులకు పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాల సమన్వయంతో రైతులకు పండ్ల మొక్కలు అందజేస్తోంది. పండ్లతోటల పెంపకంలో పొదుపు లక్ష్మి మహిళల కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తోంది. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకుంటూ పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించారు. అయిదు ఎకరాల్లోపున్న పొదుపు మహిళలు తమ భర్తతో కలిసి పండ్ల మొక్కలు నాటుకొంటున్నారు. గుంతలు తీయటం, మొక్కలు నాటడం, నీళ్లు పోసే పనులను ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో పొదుపు మహిళలే నిర్వహించుకుంటూ జీవనోపాధి కల్పించుకొంటున్నారు.

జిల్లాలోని 54 మండలాల్లో మండలానికి 200 ఎకరాల చొప్పున 10 వేల ఎకరాల్లో పెంచటం లక్ష్యంగా పెట్టుకున్నారు. పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి కనపర్చుతున్న పొదుపు మహిళలకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తున్నారు. అయిదు ఎకరాల్లోపు పంట పొలం ఉన్న వారికి మొక్కలు పెంచటానికి ముందుకొచ్చారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో తోటల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నారు. పొదుపు సంఘం, గ్రామైక్య సంఘం, మండల, జిల్లా ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఈ పథకం ప్రయోజనాలు వివరిస్తున్నారు. ప్రభుత్వం మూడేళ్లపాటు నిధులు కేటాయిస్తుందంటున్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కలిగిన పొదుపు మహిళలకే ఈ నిధులు వినియోగించుకునే అవకాశం ఉందని వివరిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 43 వేల పొదుపు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల్లో సుమారు పది వేల మంది పొదుపు మహిళలు పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకొంటున్నారు.


బత్తాయి పండ్ల తోట

● మూడేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు: పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం మూడేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తుంది. ఎంపిక చేసిన నర్సరీల నుంచి అధికారులే మొక్కలు కొనుగోలు చేస్తారు. పొలం దుక్కులు దున్నుకోవటం, గుంతలు తవ్వుకోవటం, మొక్కలు నాటడం, నీళ్లు పోయటం వంటి పనులకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది. మామిడి మొక్కలకు రూ. 93,927, బత్తాయికి రూ. 99,752, నిమ్మకు రూ. 1.31 లక్షలు, జామకు రూ. 1.32 లక్షలు, సపోటకు రూ. 81 వేలు, కొబ్బరికి రూ. 80 వేలు, నేరేడుకు రూ. 54 వేలు, చింతకు రూ. 55 వేల చొప్పున డబ్బులు నిర్ణయించారు. ఎన్‌ఆర్‌ఈసీఎస్ జాబ్‌కార్డులు కలిగిన కూలీలకు ఈ నిధులు చెల్లించి పనులు చేయిస్తారు. నేరుగా రైతు, పొదుపు మహిళలకు నిధులు చెల్లించరు. ఒక పొదుపు మహిళ నెలకు 70 మొక్కలను సంరక్షించుకుంటే సుమారు రూ. 3 వేల వరకు గిట్టుబాటు అవుతుంది. వారికి ఇది అదనపు జీవనోపాధి మార్గం. పండ్ల తోటల నడుమ అంతరపంటలు వేసుకుంటే మరింత ఆదాయం చేకూరుతుంది.

పండ్ల మొక్కలతో ఉపాధి : రత్నమ్మ, పొదుపు మహిళ

ప్రభుత్వం పండ్ల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. పొదుపు మహిళలు తోటల పెంపకంపై ఆసక్తి కనబర్చుతున్నారు. రెండు ఎకరాల్లో నిమ్మ మొక్కలు నాటుకున్నా. మొక్కల పెంపకానికి మూడేళ్ల పాటు ప్రభుత్వం నిధులు వెచ్చిస్తుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉండటంతో సొంతంగా పనులు చేసుకునే అవకాశం ఉంది. ప్రతినెలా రూ. 3 వేల వరకు ఆదాయం ఉంటుందని అధికారులు సూచించారు. పండ్ల తోటల నడుమ అంతర పంటలు వేసుకుంటే జీవనోపాధి మెరుగవుతుంది.



సొంత పొలంలోనే పనులు : మహేశ్వరమ్మ, పొదుపు మహిళ

వర్షాలు సక్రమంగా కురవకపోవటంలో కూలిపనులు లభించటం లేదు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రెండు ఎకరాల పొలంలో నేరెడు మొక్కలు వేసుకున్నా. పండ్ల తోటల పెంపకంపై ప్రభుత్వం మూడేళ్ల పాటు నిధులు అందజేస్తుంది. ఈ నిధులతో సొంత పొలంలోనే మొక్కలను సాగు చేసుకుంటున్నా. మూడేళ్ల పాటు కష్టపడితే దీర్ఘకాలిక ఆదాయం సమకూరుతుంది. కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు చేయూత లభిస్తుంది.



శ్రీశైలం

కూరగాయల ధరలు

ఆత్మకూరు పట్టణం: (బుధవారం, కిలో రూ.లలో): టమోటా 30, పచ్చిమిర్చి 40, వంకాయ 30, బెండకాయ 40, ఉల్లిగడ్డ 40, క్యారెట్ 40, బీట్‌రూట్ 40, చౌళెకాయ 30, కాలిఫ్లవర్ 50, బీన్స్ 120, బీరకాయ 30, కాకరకాయ 40, నిమ్మకాయలు వంద 200, అల్లం 60, చిక్కుడు 60, ముల్లంగి 50, దొండకాయ 30, బంగాళదుంప 30

నిత్యావసర వస్తువుల ధరలు

ఆత్మకూరు పట్టణం: (కిలో రూ.లలో) సోనామసూరి బియ్యం 52, జొన్నలు 27, పామాయిల్ 64, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినప బేడలు 100.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగా: నేనే రాజు నేనే మంత్రి, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** లై

మాంసం ధరలు

(కిలో రూ.లలో) కోడిమాంసం 140, తోలుతీసిన కోడి మాంసం 160, పొట్టేలు మాంసం 440, చేపలు 120, కోడి గుడ్లు వంద రూ. 420

నియోజకవర్గ ఎంపీడీఓల నంబర్లు

ఆత్మకూరు:	97042 34583
వెలుగోడు:	97042 34586
బండి ఆత్మకూరు:	91009 71476
మహానంది:	97042 34587

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానం వెంటనే రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామనరసింహులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సెప్టెంబరు 1న సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా తలపెట్టిన మిలీనియం మార్చ్ కార్యక్రమ గోడ పత్రికలను మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ప్రభుత్వోద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పార్థసారధిరెడ్డి, సురేష్, శ్రీనివాసులు, శ్రీనివాస నాయక్, నాగార్జున గౌడ్, అహమ్మద్ హుసేన్ , సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరుణించేనా.. కలిసొచ్చేనా!


వరి నారును తరలిస్తూ..

జోరుగా వరినాట్లు

కేసీ, కుందూపైనే ఆశలు

వర్షం పడితేనే జీవం

కలసి రాకుంటే.. రైతుకు క(న)ష్టం

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: వరి సాగుకు అదును మించిపోతోంది. అయినా ప్రకృతి కరుణించలేదు. చిన్నపాటి జల్లులు తప్ప వరినాట్లు వేసుకోవడానికి తగిన వర్షం పడడం లేదు. ఈ నేపథ్యంలో రైతులే ధైర్యం చేస్తున్నారు. కేసీ, కుందూలలో కొద్దిగా పారుతున్న జలాన్ని మోటార్లు పెట్టి పారించుకొంటున్నారు. ఆత్మకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో బండి ఆత్మకూరు, పాములపాడు తదితర ప్రాంతాల్లో ఇప్పుడు జోరుగా వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటికే బండి ఆత్మకూరు ప్రాంతంలో 8 వేల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అయితే గత ఏడాది ఇదే సమయానికి ఖరీఫ్‌లో 25 వేల ఎకరాలు, రబీలో 20 వేల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఈ ఏడాది ఆ పరిస్థితులు లేవు. కేసీ కెనాల్, కుందూనదుల్లో వర్షపునీరు కొద్ది కొద్దిగా వస్తుండడంతో విద్యుత్ మోటార్లు , ఆయిల్ ఇంజిన్లు వేసి నీటిని పంపింగ్ చేస్తూ నాట్లు వేశారు. మరి ఈ నీరు ఎంతకాలం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాలు పడతాయి.. సాగునీరు అందుతుందని భావిస్తున్న రైతులు పెట్టుబడిని లెక్కజేయకుండా సాగు చేపట్టారు.

డిసెంబరు నెలాఖరు వరకు సాగునీరు వస్తేనే..

ప్రస్తుతం రైతులు సాగు చేసిన వరిపంట చేతికి రావాలంటే డిసెంబరు నెలాఖరు వరకు సాగునీరు అందాలి. ఒకవేళ పరిస్థితి ఏ మాత్రం తలకిందులైనా రూ. కోట్ల పెట్టుబడి కోల్పోయినట్లే. గతంలో ఇదేవిధంగా వర్షాలు వస్తాయన్న ఆశతో వరిపంట సాగుచేయడం, ఆ తర్వాత ఏదోవిధంగా సాగునీరు అందడం జరుగుతోంది. ఈ క్రమంలో ఈ ఏడాదీ అదే ధైర్యంతో రైతులు వరిపంటను సాగు చేయడానికి సమాయత్తమయ్యారు. ట్రాక్టర్లతో దుక్కి దున్ని పంటను సాగుచేసేందుకు రైతులు వెనుకాడడంలేదు.


మందు చల్లుతున్న రైతులు

తుంగభద్ర నీరైనా అందేనా..

గత ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తుంగభద్ర నదిలో వరద ప్రవాహం లేదు. దీంతో కేసీ కెనాల్‌కు రావాల్సిన పది టీఎంసీల నీరు రాలేదు. కృష్ణా నదికి వరద ప్రవాహం రావడంతో శ్రీశైలం జలాశయం నుంచి సాగునీరు అందింది. అయితే ఈ ఏడాది కృష్ణానదికి, తుంగభద్ర నదికి వరద ప్రవాహం లేకపోవడంతో రైతులు ఆందోళనలోనే వరి సాగు చేస్తున్నారు. కనీసం 20 రోజుల తర్వాతైనా ఈ రెండు నదుల్లో ఏదో ఒక నదికి వరద వచ్చినా పంట గట్టెక్కుతుందని రైతులు భావిస్తున్నారు.

పదెకరాల్లో వరిపంట సాగు చేశాం

-మహేశ్వరరెడ్డి, రైతు కాకనూరు

ఇప్పటికే పదెకరాల్లో వరినాట్లు వేయడం పూర్తి చేశాం. మరో పదెకరాల్లో వరినాట్లు వేయడానికి అవసరమైన పనులు చేస్తున్నాం. వర్షాలు వచ్చి సాగునీరు అందుతుందన్న ఆశతో వరిపంట వేస్తున్నాం. అధికారులు నీటి విడుదలపై స్పష్టమైన హామీ ఇవ్వడం లేదు.

హుండీ ఆదాయం రూ.32.16 లక్షలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను దేవస్థానం ఆధ్వర్యాన బుధవారం లెక్కించారు. రూ. 32,16,744 లు ఆదాయం వచ్చినట్లు ఈవో చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఈ ఆదాయం 61 రోజులదని ఆయన చెప్పారు. బుధవారం అభిషేక మండపంలో ఈ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఇందులో పాలక మండలి ఛైర్మన్ పాణ్యం ప్రసాదరావు, ధర్మకర్తలు సీహెచ్ శివారెడ్డి, వి. నారాయణ, సి. బాలరాజు, పర్యవేక్షకులు పరుశురామశాస్త్రి, ఈశ్వరరెడ్డి, ఒ. వెంకటేశ్వర్లు, రామకృష్ణ విద్యాసంస్థల విద్యార్థులు, సత్యసాయి ధ్యానమండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.


నగదు లెక్కిస్తున్న భక్తులు

వేదోక్తంగా పూజలు


కలశ పూజల్లో దాతలు, పండితులు


ధ్వజానికి ధాన్యాధివాసం చేస్తున్న దాతలు, ఇతర భక్తులు, పండితులు, రుత్వికులు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో అంతర్భాగంగా, నవనందుల్లో ఒకటిగా విరాజిల్లుతున్న గరుడ నందీశ్వరాలయంలో రెండవ రోజు బుధవారం పండితులు వేదోక్తంగా ధ్వజస్తంభానికి పూజలు, హోమాలను చేశారు. వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, జ్వాలాచక్రవర్తిశర్మ, రాజమండ్రికి చెందిన పండితులు, రుత్వికులు మంత్రోచ్ఛరణలతో వాటిని నిర్వహించారు. ఆలయ మహాధ్వజానికి ద్వితీయకాలపూజ, మూలామంత్రహోమాలు, క్షేత్రపాలక హోమం, జలాధివాసం, క్షీరాధివాసం, ధాన్యాధివాసం, అధివాస హోమాలు, తృతీయకాల పూజ, పుష్ప, శయన అధివాసాలు, దీక్షాహోమాలు చేశారు. ఇందులో ధ్వజంపై 21 బస్తాల వరిధాన్యాన్ని పోశారు. ఈ పూజా కార్యక్రమాల్లో భగద్‌దత్తు, శ్రీవాణి దంపతులు, మహానంది దేవస్థానం విశ్రాంత పర్యవేక్షకురాలు సీతారత్నకుమారి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

20న హెపటైటిస్ బి బూస్టర్ డోస్

సున్నిపెంట, న్యూస్‌టుడే.: శ్రీశైలం ప్రాజెక్టు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన హెపటైటిస్ బూస్టర్ డోస్ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు జి. చంద్రశేఖర్, కార్యదర్శి ఎ. వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇప్పటికే తొలి, రెండవ విడత వ్యాక్సిన్ వేసుకున్నవారు బూస్టర్ డోస్ వేసుకోవడానికి ముందస్తుగా సంఘం ఇచ్చిన రిజిస్ట్రేషన్ కార్డును తీసుకుని రావాలన్నారు. ఇతర వివరాలకు స్థానికంగా పూర్వ విద్యార్థులు కొల్లిబాబు, అన్నావేణుగోపాల్‌ను సంప్రదించాలన్నారు.

పత్తిలో పురుగు ఆశించకుండా జాగ్రత్తలు పాటించాలి

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పత్తి పంటను గులాబి రంగు పురుగు ఆశించకుండా జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారిణి హేమలత అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆత్మకూరు- వడ్లరామాపురం మధ్య పత్తి పొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. రెండు మూడేళ్ల కోసారి పంటమార్పిడి, తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకుని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిపురుగు ఉద్ధృతిని తగ్గించవచ్చన్నారు. బి. టి. పత్తి విత్తేటప్పుడు, 5 వరుసలలో నాన్ బి. టి. పత్తి విత్తనాలను విధిగా విత్తుకోవాలన్నారు. దీని వలన బి. టి. పత్తి పురుగుల నిరోధక శక్తి తొందరగా పెంపొందించకుండా నిలువరిస్తుందన్నారు. పత్తి విత్తిన 45 రోజుల నుండి గులాబి పురుగు ఉనికిని గుర్తించడానికి ఎకరానికి 4 నుండి 8 లింగాకర్షక బుట్టలను అమర్చాలన్నారు. పురుగు జాడ కనిపిస్తే వాడాల్సిన మందులను వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం మహేష్, ఎంపీఈఓ కళ్యాణి, సుప్రియ, రైతులు పాల్గొన్నారు.


సూచనలిస్తున్న మండల వ్యవసాయాధికారిణి హేమలత

సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

వెలుగోడు, న్యూస్‌టుడే: సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్ అని ఓంశాంతి దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జి అంబికా బెహెన్ అన్నారు. బుధవారం స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయంలో ఓం శాంతి ఆధ్వర్యంలో రక్షాబంధన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనశ్శాంతి కోసం ధ్యానం చేయాలన్నారు. అనంతరం అక్కడికొచ్చిన అందరికీ రాఖీలు కట్టి ప్రసాదాలు అందజేశారు. రాణీబెహెన్, శ్రీనివాసులు, సత్యం, శంకరయ్య పాల్గొన్నారు.

సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం

భోజనం (బండి ఆత్మకూరు): మండలంలోని రైతులు, విద్యార్థులు వివిధ సమస్యలపై చేసుకొన్న దరఖాస్తులకు వారి గ్రామాల్లోనే పరిష్కారం చూపుతామని తహసీల్దారు సుధాకర్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని భోజనం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా చర్యలు తీసుకొంటున్నామన్నారు.

శ్రీశైలం

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

ఒరిగిన స్తంభం.. ప్రమాదం!

అబ్దుల్లాపురం (వెలుగోడు), న్యూస్‌టుడే: వెలుగోడు నుంచి వేల్పనూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో అబ్దుల్లాపురం గ్రామ సమీపంలో పంటపొలాల్లో మూడు విద్యుత్తు స్తంభాలు ఒరిగి ఉన్నాయి. దీంతో రైతులు ఏ క్షణంలో ప్రమాదం మంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకముందే విద్యుత్తు విభాగం సిబ్బంది వాటిని సరిచేయించాలని రైతులు కోరుతున్నారు.



ఈ చిత్రంలో అగుపిస్తున్న ప్రదేశం ఇందిరానగర్‌లో ఉంది. ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో అంతర్గత రహదారి నిర్మాణానికి తీర్మానించారు. తీర్మానం జరిగి ఆరునెలలు దాటింది. ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. పట్టణంలోని ఇందిరానగర్, ఎస్సీజీ, ఏబీఎంపాలెం, 12వ వార్డు పరిధిల్లో అంతర్గత రహదారులు లేవు. వర్షాకాలం కావటంతో రహదారులపై వర్షం నీళ్లు నిలిచి నడవటానికి నరకయాతనగా ఉంది. చాలా ఏళ్ల క్రితం వేసిన మట్టి, కంకర రోడ్లు కావటంతో రాళ్లు తేలి ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు ఇబ్బందిగా ఉంది.



ఈ చిత్రంలో రహదారిపై మురుగు నీళ్లు నిలిచిన ప్రదేశం గౌరీనాథ్ ఆసుపత్రి ప్రదేశంలో ఉంది. ఇళ్లల్లోని వ్యర్థపు నీరు, వర్షం నీరు రోజుల తరబడి రహదారి పైనే నిలిచి ఉంటుంది. రహదారి గుంతలమయంగా ఉంది. గుంతల్లో నీళ్లు నిలిచి రంగుమారి దుర్గంధం వెదజల్లుతోంది. ఎస్సీ ఉపప్రణాళిక నిధులు రూ.10 లక్షలతో అంతర్గత రహదారి, మురుగు కాలువ నిర్మాణానికి తీర్మానం చేశారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు పనులు ఇంత వరకు ప్రారంభించలేదు. ఎస్సీ కాలనీలు, వార్డుల్లో ఇలాంటి దృశ్యాలు దర్శనమిస్తూనే ఉన్నాయి. ఇందిరానగర్, ఎస్సీజీ, ఏబీఎంపాలెం, కప్పలకుంటలో మురుగు నీరంతా రహదారులపైనే నిలిచి ఉంది. మురుగు నీటి వల్ల దోమలు వ్యాపించి రోగాలకు కారణమవుతున్నాయి.

అభివృద్ధి పనులకు గ్రహణం

★ ప్రారంభం కాని ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల పనులు

★ అంతర్గత రహదారులు, మురుగు కాల్వల లేమి

ఎస్సీ ఉప ప్రణాళిక నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు గ్రహణం పట్టింది. ఆ నిధుల వినియోగంలో అధికారులు, గుత్తేదార్ల అలసత్వం దీనికి కారణం. ఈ కారణంగా పనులు కాక ప్రజలకు తిప్పలు తప్పటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలకలలో ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాల్వలు, కల్వర్టుల నిర్మాణం చేపట్టాల్సిందిగా సూచించింది. గుర్తించిన పనులను చేపట్టేందుకు కౌన్సిల్ తీర్మానం లభించింది. కాని ఇప్పటికీ ఆ పనులు చాలావరకు ప్రారంభం కాలేదు. వర్షాకాలం కావటంతో అంతర్గత రహదారులు, మురుగు కాల్వల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

ఆత్మకూరు నగర పంచాయతీలో మూడు వార్డులు ఎస్సీలకు రిజర్వు అయ్యాయి. ఈ మేరకు నగర పంచాయతీకి ప్రభుత్వం రూ.1.96 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో దాదాపు 56 పనులు చేపట్టేందుకు కౌన్సిల్ తీర్మానం లభించింది. ఈ పనులను ముగ్గురు గుత్తేదారులు దక్కించుకున్నారు. పనులకు సంబంధించి వర్క్ఆర్డర్‌లు కూడా లభించాయి. ముగ్గురిలో ఇద్దరు గుత్తేదారులు అంతర్గత రహదారుల పనులు ప్రారంభించారు. మూడో గుత్తేదారు ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదనీ, ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతోందని పలుమార్లు కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించినా ఫలితం లేకపోతోంది.



అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం

-తిమోతి, కౌన్సిలరు

ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులు, గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే పనులు చేయటం లేదు. అంతర్గత రహదారులు, మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పనుల విషయంపై కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించినా సమాధానం ఇవ్వటం లేదు. అధికారులు కల్పించుకుని రహదారులు, కాల్వల పనులు సత్వరం పూర్తిచేయించాలి.

పనులు ప్రారంభించేలా చూస్తాం

-రమేష్‌బాబు, కమిషనరు



ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో చేపట్టాల్సిన పనులు పూర్తి చేయాల్సిందిగా గుత్తేదారులకు ఆదేశాలు ఇస్తాం. ఓ గుత్తేదారు ఇప్పటివరకు పనులు ప్రారంభించని మాట నిజమే. అతనితో మాట్లాడుతాము. పనులు సత్వరం ప్రారంభించి పూర్తిచేసేలా చర్యలు తీసుకొంటాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాం.



నిరసన వ్యక్తం చేస్తు న్న ఉద్యోగులు

తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: తంతితపాలా ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకంగా ఉద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం, అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ఉద్యోగులు బుధవారం నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. జీడీఎస్ ఉద్యోగులకు ఎనిమిది గంటలకు పని కల్పించటం వల్ల మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో పాటు వేతన సవరణ సంఘం సిఫార్సులను అమలు చేయాలని ఉద్యోగులు కోరారు. తపాలాశాఖలో ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి, పింఛను విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉద్యోగులపై లక్ష్యాలు విధించి బలవంతం చేయటం వల్ల మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మె విరమించే ప్రసక్తి లేదన్నారు. ఈ సమ్మెలో ఉద్యోగులు రామలింగారెడ్డి, షేక్షావలి, ఆమోసు, రాముడు, విజయకుమార్, భరత్, మస్తాన్, శేఖర్‌లు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఉత్తమ సేవలు విద్యార్థులకు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని సంతజూటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడు మౌలాలి అన్నారు. బుధవారం ఉపాధ్యాయుడు రవిశంకర్‌ను గ్రామపెద్దలతో కలిసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి శిరస్త్రాణం ధరించనిదే కదలని ద్విచక్రవాహనం నమూనా పరికరం తయారు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం వెనుక రవిశంకర్ కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధా.నోపాధ్యాయుడు తిరుపతయ్య, భవనాసి ఏసేపు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

మద్యం దుకాణాలపై పోలీసుల దాడులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు అబ్కారీ పోలీసు స్టేషను పరిధిలో అనధికారికంగా కొనసాగుతున్న గొలుసు దుకాణాలపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. సీఐ జానకిరాం ఆధ్వర్యంలో కొత్తపల్లి, పాములపాడు మండలాల్లోని హోటళ్లు, శీతల పానీయ దుకాణాలు, కిరాణ దుకాణాల్లో సోదాలు సాగించారు. ఈ దాడుల్లో 107 ఒరిజినల్ చాయిస్ ప్యాకెట్లు, 14 ఏసీపీ బాటిళ్లు, 154 ఒరిజినల్ చాయిస్ సీసాలు, 33 లూజు సీసాలు, 61 డిప్స్, 21 మెకడాల్ విస్కీలు స్వాధీనం చేసుకొన్నామన్నారు. నిందితుడు వెంకటేశ్వర్లును అరెస్టు చేశామన్నారు. ఈ దాడుల్లో సీఐ లలితాదేవి, ఎస్సైలు శిరీషాదేవి, మారుతి ప్రసాదు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపల్లిని కరవు మండలంగా ప్రకటించాలి

కొత్తపల్లి (ఆత్మకూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కొత్తపల్లి మండలాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని సీపీఎం డివిజన్ కార్యవర్గ సభ్యులు స్వాములు, సంజీవరాయుడులు డిమాండ్ చేశారు. బుధవారం కొత్తపల్లి తహసీల్దారు రామకృష్ణకు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేళ్లగా వర్షాభావ పరిస్థితుల కారణంగా మండల ప్రజలు కరవుతో అల్లాడుతున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి, మొక్కజొన్న, కంది, పత్తి, మినుము, పెసర వంటి పంటలు బెట్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత మూడేళ్లగా కరవు మండలంగా ప్రభుత్వం ప్రకటించినా ఇంతవరకు పరిహారం ఇవ్వలేదన్నారు. అప్పుల ఊబిలో కూరుకు పోయి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వ్యవసాయ పనులేక, కూలీల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. ఉపాధి బిల్లులు రాక కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 20 కేజీల బియ్యం, కంది పప్పు, కిరోసిన్, మంచి నూనె ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శేఖర్, జేమ్సు, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ ఘడియకు.. 21 చివరి ముహూర్తం

★ భాజాభజంత్రీలతో దద్దరిల్లనున్న పుణ్యక్షేత్రం

★ అద్దెలకు దొరకని గదులు.. అవస్థల్లో భక్తులు

మహానంది, న్యూస్‌టుడే: వివాహాలకు ఈ నెల 21వ తేదీ చివరి ముహూర్తం. దీంతో దక్షిణ భారతదేశంలోనే సుప్రసిద్ధిగాంచిన మహానంది పుణ్యక్షేత్రంలో ఆ రోజున పదుల సంఖ్యలో వివాహాలు జరగనున్నాయి. ఇందు కోసం ఆరునెలలకు ముందు నుంచే దేవస్థానంతో పాటు ప్రయివేటు అద్దెగదులను నమోదు చేయించుకొన్నారు. తిలిదే వసతి గదులు 28, నాగనంది సదనం 25 గదులు, బ్రాహ్మణ సత్రంలో 20 గదులు, టూరిజంలో 31 గదులు నిండిపోయాయి. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రచార నిమిత్తం వచ్చేవారికి వసతి కోసం ముందుగానే 10 ఏసీ గదులను ఓ మంత్రి బుక్ చేసుకొన్నారు. దీంతో వాటిని ఆశిస్తున్న యాత్రికులు, భక్తులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. మహానందిలోని మరో 18 ప్రయివేటు వసతి గృహాల్లోని సుమారు 324 గదులూ నిండిపోయాయి. మహానందికి దివ్యదర్శనం భక్తులు, యాత్రికులు, వధూవరుల వివాహాలకు బంధుమిత్రులు, నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రచారానికి వచ్చేవారు, బందోబస్తు విధులకు నియమితులైన పోలీసులు, గరుడనందీశ్వరాలయంలో జరిగే ప్రతిష్ఠోత్సవాలకు మూడురోజుల పాటు రిజర్వేషన్ చేయించుకున్న వారంతా అందులో ఉండటంతో ఇతరులకు ఇక గదులే లేవు. ఇందువల్ల మహానంది క్షేత్రానికి రావాలనుకున్న వారు రిజర్వేషన్ల కోసం ఎంత ప్రయత్నించినా నిరాశే మిగులుతోంది. నంద్యాలలో ఉండామంటే అక్కడ ఉప ఎన్నిక జరుగుతుండడంతో ఎన్నికల ప్రచారాల కోసం వచ్చిన రాజకీయపార్టీల వారితో లాడ్జీలు నిండిపోయాయి. ఇలా ఎన్నో కారణాల వల్ల మహానందిలో విడిది కోసం పలువురు ఉన్నతాధికారులు, మంత్రుల నుంచి సిఫారసు ఉత్తరాలు తెస్తున్నప్పటికీ తామేమీ చేయలేమని యజమానులు, దేవస్థానం సిబ్బంది చేతులెత్తేస్తుండటం గమనార్హం.



CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Data Entry new Project available with High Payout & Long Term Contract Min 5- Systems & Office setup Mandatory ✆ 9515098715.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥డై॥, ✆ 97059 29911.

అనంతపురంలో రన్నింగ్‌లో ఉన్న స్కూల్ కొరకు పెట్టుబడి పెట్టువారు కావలెను. ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం. సంప్రదించండి. ✆ 7799600099.

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

EDUCATION

ఇంటర్ పాసైన విద్యార్థులకు ఈ క్రింది కోర్సులలో ఉచిత అడ్మిషన్లు కలవు. DMLT, MPHA (M), DRGA, GNM, B.Sc.(N) సంప్ర॥ SVES డిప్లొమా కాలేజీ, కర్నూలు. 99593 62229, 96186 31419.

National Vocational Junior College, Tippanna Goud Complex, Yemmiganur, Lab Technician (MLT), Nursing (MP HWF) Opthalmic Technician (OT), Office Assistants HIP (OA), Accounts & Taxation (A&T), Computer Science (CS), Electrical Technician (ET) మరియు Computer Graphic & Animation 2 సం॥ల కోర్సులకు 10వ తరగతి పాస్ అయిన వారు అర్హులు. అడ్మిషన్లు జరుగుచున్నవి. స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పై కోర్సులకు లెక్చరర్లు కావలెను. ✆ 82970 06500, 94402 92987, 94415 87394.

Ag BSc (హార్టికల్చర్) (ICAR కాలేజీస్ తమిళనాడు, మహారాష్ట్ర) MBBS, BDS, BHMS, BAMS అడ్మిషన్లకై సంప్ర:నంద్యాల. 88970 35679.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I Abdul Sadiq S/o Abdul Munaf (New Name) Previously called Abdul Sadiq Ogilibandi (Old Name) Rajiv Nagar, Kurnool Dist. AP.

I Abdul Kalam S/o Abdul Munaf (New Name) Previously called Abdul Kalam Ogilibandi (Old Name) Rajiv Nagar, Kurnool. Dist. A.P.

REAL ESTATE

కర్నూలుకి సమీపంలో 30X40 వాయిదాల పద్ధతిలో ఓపన్ ప్లాట్స్ కలవు. గుత్తి పెట్రోల్ బంకు నుండి 3KM లో 33X40 2BHK ఇల్లు కలవు. క్రిష్ణమూర్తి: 95330 49765.

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రావారి శ్రీ విష్ణునివాస్‌లో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ 30x45 సైజ్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజి ప్రక్కన, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. 91600 38988.

రోహిణి ఇన్‌ఫ్రావారి "కల్పవృక్షం" లక్ష్మీపురం బస్టాపు దగ్గర N.H-44 ఆనుకొని ఇండిపెండింట్ హౌసెస్, 23.99 లక్షలు మాత్రమే. కేవలం 1.99 లక్షలు చెల్లించి ఇల్లు సొంతం చేసుకొండి బ్యాంక్‌లోన్. అనూష: 91600 38988.

JOBS

JP Group Required Marketing Executive for Kurnool Branch for Automobile Spare Parts of Bajaj & TVS Hard Working Candidates Fluent in Telugu, English and Hindi. Candidates with Experience will be given preference. K.Kishore 8099856598.

Kurnool In Jeevan Hospital Wanted OP Sisters, ANM, GNM, B.Sc, OT Staff, Duty Doctor. Lab Technician. Cell: 9848115881, 9885790636.

రాధాక్రిష్ణన్ హాస్పిటల్స్, ప్రకాశ్‌నగర్, కర్నూలులో పనిచేయుటకు OT సిస్టర్స్/ బాయ్స్, ఫార్మసీ బాయ్స్, PRO's, సూపర్‌వైజర్స్ కావలెను. జీతభత్యములు అర్హత అనుభవమునుబట్టి ఉండును. ✆ 94910 37073.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, కర్నూలు, నంద్యాల, తిరుపతి, రేణిగుంటలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801600.

ఎక్సెలెంట్ స్కూల్, నంద్యాల నందు పనిచేయుటకు ఆయాలు, అటెండర్స్ కావలెను. Ph: 08514- 245515, 243571.

సురక్షిత హాస్పిటల్ నందు పనిచేయుటకు OT టెక్నీషియన్స్, ఆయాలు కావలెను. సంప్ర: సురక్షిత హాస్పిటల్ కొత్తబస్టాండ్ ఎదురుగా కర్నూలు. 77299 65693.

తాండ్రపాపారాయ వెలమ సత్రం శ్రీశైలంలో పనిచేయుటకు అడ్మిన్ ఆఫీసర్ (50 సం॥ పైబడి డిగ్రీ చదివిన) సూపర్‌వైజర్, కంప్యూటర్ నాలెడ్జ్‌గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం + ఉండుటకు వసతి + ఉచిత భోజనం. ఆల్ ఇండియా వెలమ అసోషియేషన్, హిమాయత్‌నగర్. ✆ 9246559119/ 9160672023

మనజిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ I.T.I. వారు కావలెను. జీతం: 16 వేలు O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సంప్రదించండి. సెల్: 9618961130.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

SSC, ఇంటర్, డిగ్రీ (పా/ఫె) ఖాళీగా ఉన్న 39 మంది స్త్రీ/ పు మా కంపెనీలో జాబ్ చేయుటకు అర్జెంటుగా కావలెను. జీ: 10,000 + DA 4,200 + బోనస్ + ఫ్రీరూం. Opp: శ్రీనివాస టాకీస్, కల్లూరు రోడ్, కర్నూలు. ✆ 95502 50229.

ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు వంటమాస్టరు భార్య, భర్తలు కావలెను. ఇంటికి వచ్చి స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడానికి లేడీ లెక్చరర్ కావలెను. 85198 14337, 99492 48381.

ప్రముఖ MNC కంపెనీ షోరూమ్‌లో పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ చదివిన ఫ్రెషర్స్ & Exp॥ ఉన్న యువతీ, యువకులు కావలెను. జీ: 9-12 వేలు. 91778 07038, 83417 72550.

బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మరియు టీచర్స్, కంప్యూటర్ ఆపరేటర్, డేటాఎంట్రీ, ఆఫీసు బాయ్స్, ఇంచార్జీ, సూపర్‌వైజర్స్ ఉద్యోగాల కొరకు సంప్ర॥ 80961 26991.

ఆళ్ళగడ్డ, నంద్యాల ఏరియాలలో మార్కెటింగ్ విభాగంలో ఫీల్డ్ వర్క్ చేయుటకు బాయ్స్ కావలెను. అ: Inter ఆపైన బొమ్మల సత్రం, నంద్యాల. Cell: 87904 04122.

నంద్యాలలో స్కూల్ నందు హాస్టల్‌లో ఉండి పనిచేయుటకు లేడీ కేర్‌టేకర్స్ కావలెను. అర్హత: Inter. Contact: 96032 75552.

TOURS & TRAVELS

కాశీయాత్ర - కాశీ, ప్రయాగ,నైమిషారణ్యం,గయ 9రో॥వ॥భో॥ 6000/- Oct-2 రామేశ్వరం,కన్యాకుమారి,మధురై,కంచి 8రో॥ 6200/-వ॥భో॥ 7-9&20-9. సత్యసాయి సేవాసమాజ్ 9618933189.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వసూళ్ల ప్రవాహం.. అక్రమాల వెలుగు

- విద్యుత్తు శాఖలో లంచావతారులు
- పైసలిస్తేనే పని అయ్యేది
- వరుసగా ఏసీబీ వలలో శాఖ ఉద్యోగులు

విద్యుత్తు శాఖ అవినీతికి చిరునామాగా మారింది. ఇక్కడ పని కావాలంటే పైసలు ముట్టజెప్పాల్సిందే.. లేదంటే పని జరగదనే స్థాయికి వ్యవస్థ దిగజారింది. విద్యుత్తు ఉద్యోగులు ఇచ్చే లంచాల 'షాక్'లో వినియోగదారులు విలవిలలాడుతున్నారు. అధికారులు మొదలుకొని ఉద్యోగులు సిబ్బంది వరకు ప్రతిపనికి ఓ ధర నిర్ణయించి వసూళ్లకు తెగిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. చివరకు ప్రజాప్రతినిధులు చెప్పినా లెక్కచేయని పరిస్థితి.. డబ్బున్నవాళ్లు దర్జాగా అడ్డదారులు తొక్కుతుండగా నిరుపేదలు వెనుక వరుసలో ఏళ్లుగా నిరీక్షణ జాబితాలో ఉండిపోతున్నారు. ఫిర్యాదు చేస్తే అసలుకే పని జరగనివ్వరని ఎక్కువ శాతం బాధితులు మిన్నకుండిపోతుండగా చివరకు ఒకరిద్దరు మాత్రమే అవినీతి నిరోధక శాఖను ఆశ్రయిస్తున్న పరిస్థితి..

- న్యూస్‌టుడే, కర్నూలు (జిల్లాపరిషత్, గాయత్రీఎస్టేట్)

ప్రతి సంవత్సరం సరాసరి ఇద్దరు ఉద్యోగులు ఏసీబీ వలలో చిక్కుకొంటున్నారు. గత నెలలో ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదుతో ఆళ్లగడ్డ ఏడీఈ నాగరాజు ఇంటిపై ఏసీబీ దాడులు నిర్వహించడంతో ఇతని అక్రమాలు అనేకం వెలుగుచూశాయి. బుధవారం జిల్లా కేంద్రంలోని బీరోడ్ సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ విద్యుత్తు సర్వీసు మంజూరు నివేదిక ఇవ్వడం కోసం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. గతంలోనూ ఇతనిపై ఫిర్యాదులు ఉన్నాయి. లైన్‌మెన్‌గా ఉన్న సమయంలో ఒక సహాయకుడిని ఏర్పాటు చేసుకొని పనిచేయిస్తుండగా అతను ప్రమాదానికిగురై మరణించినా మృతునికి ఎలాంటి ఆర్థిక సహాయం చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా జేఎల్ఎం నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు అమ్యామ్యాలు అందనిదే దస్త్రం కదలని పరిస్థితి నెలకొంది.

మీసేవల్లో పారదర్శకత ప్రశ్నార్థకం

అడ్డదారిలో పెద్దఎత్తున డబ్బులు ముట్టజెప్పి పనులు చేయించుకొనే బాపతే ఈ శాఖలో అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం అన్ని శాఖల్లో అన్ని సేవలకు మీసేవ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. విద్యుత్తు శాఖలో మాత్రం మీసేవలకు విలువ నీయడం లేదు. ప్రభుత్వం స్పందించి ప్రతి సేవకు దరఖాస్తులను ఈ విధానంలో ఆహ్వానించేలా చర్యలు తీసుకొంటే చాలావరకు అక్రమాలకు, ఆమ్యామ్యాలకు అడ్డుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం పారదర్శకత లోపించడం.. ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యం



అనేది లేకపోవడం.. వ్యవసాయ సర్వీసు మొదలు, స్తంభాలు, నియంత్రికలు ఇతర పరికరాలకు డిమాండు అధికంగా ఉండటం కొందరికి కలిసివస్తోంది.. 2016 నవంబరు నుంచి మీసేవలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మీసేవా దరఖాస్తుల పరిష్కారానికి 16 విద్యుత్తు శాఖ వినియోగదారుల సేవా కేంద్రాలు ఉన్నాయి. వీటికి నెల నెలా అన్నిరకాల సేవలకు నాలుగువేల వరకు దరఖాస్తులు వస్తున్నట్లు అధికారులు సమర్థించుకుంటున్నా క్షేత్రస్థాయిలోని ప్రైవేటు మీసేవా కేంద్రాల నుంచి దరఖాస్తులు చేయకుండా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఏసీబీకి దొరికిన ఘటనలు ఇలా..

✦ 2012లో డోన్ డీఈఈ ప్రకాష్ విద్యుత్తు ఉపకేంద్రం ఆపరేటర్ నుంచి రూ.50,000, బనగానపల్లె ఏడీఈ రమణారెడ్డి మండలంలోని ఎర్రగుడి, హుసేనాపురం గ్రామాల్లో వ్యవసాయ సర్వీసుల మంజూరుకు లంచం తీసుకుంటూ దొరికారు.

✦ 2013లో బనగానపల్లె విద్యుత్తు శాఖ అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి సుబ్రహ్మణ్యం.. వెంకటస్వామి అనే గుత్తేదారు నుంచి రూ.25,000 లంచం తీసుకుంటూ చిక్కారు. ఇదే ఏడాది మార్చిలో నందవరం ఏఈ గురునాథ్ రూ.20,000, మేలో మిడుతూరు ఏఈ శ్రీనివాసులు రూ.8,000 లంచం తీసుకుంటూ దొరికారు.

✦ 2013లో వ్యవసాయ నియంత్రిక కోసం రూ.50,000, వ్యవసాయ సర్వీసు కోసం రూ.16,000 లంచం లైన్‌మెన్, ఏఈలకు ఇచ్చామని దేవనకొండ మండలం కప్పట్రాల గ్రామానికి చెందిన రైతులు విద్యుత్తు వినియోగదారుల ప్రత్యేక కోర్టులో ఫిర్యాదు చేశారు. కృష్ణగిరికి చెందిన రైతు మాధవస్వామి విద్యుత్తు నియంత్రిక కోసం అధికారులకు రూ.60,000 అదనంగా ఇచ్చామని కోర్టుకు నివేదించారు.

✦ 2015లో ఎమ్మిగనూరు ఏడీఈ చంద్రశేఖర్ చేసిన పనులకు బిల్లులు చెల్లించేందుకు గుత్తేదారు నుంచి రూ.లక్ష, ఇదే ఏడాది బనగానపల్లె ఏడీఈ సుధాకారాచారి క్లాస్ -1 గుత్తేదారు నుంచి రూ.25,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు.

✦ 2016లో గోస్పాడు ఏఈఈ రామచంద్రుడు కానాలపల్లెకు చెందిన పుల్లయ్య గోదాముకు అవసరమైన విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు కోసం రూ.లక్ష లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికారు.

✦ 2017 ప్రథమార్థంలో విద్యుత్తు భవన్‌లో జరిగిన విద్యుత్తు నియంత్రణ మండలి బహిరంగ విచారణలో చాలామంది వినియోగదారులు శాఖ అవినీతి, లంచాలపై ఫిర్యాదు చేశారు. జులైలో ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని ఆళ్లగడ్డ ఏడీఈ నాగరాజు ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు.

పాతుకుపోయిన సిబ్బంది

విద్యుత్తు శాఖలో ఫెవికాల్ వీరుల సంఖ్య ఎక్కువే! ఉద్యోగులు జిల్లా కేంద్రంతోపాటు డివిజన్ కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకే మొగ్గు చూపుతున్నారు. ఒకవేళ స్థానాలు మార్చాలని చూసినా ఉన్నతాధికారులు సంఘాల నాయకులు, రాజకీయ ఒత్తిళ్లతో వెనక్కు తగ్గుతున్నారు. ఇక్కడ కఠినంగా వ్యవహరించినా చివరకు సీఎండీ, డైరెక్టర్ స్థాయి నుంచి పైరవీలు చేస్తున్నారు. జూనియర్ లైన్‌మెన్ స్థాయి నుంచి లైన్ ఇన్‌స్పెక్టర్ వరకు ప్రతిఉద్యోగి ప్రైవేటుగా ఊరికొక సహాయకున్ని ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహించడం చూస్తే వీరి సంపాదన, నెట్‌వర్క్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. గ్రామస్థాయిలో అనధికార సిబ్బదే రూ.వేలల్లో సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. లైన్‌మెన్ జీతంతో పాటు నెలకు సుమారు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు అవినీతి సొమ్మును వెనకేసుకుంటున్నట్లు చెబుతున్నారు.

హోదా	మంజూరైన స్థానాలు	విధులు నిర్వహిస్తున్న వారు	ఖాళీ స్థానాలు
లైన్‌ఇన్‌స్పెక్టర్	126	120	6
లైన్‌మెన్	366	363	3
అసిసెంట్ లైన్‌మెన్	296	183	113
జూనియర్ లైన్‌మెన్	382	172	210

2,851 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే పాఠశాలలకు నాన్ డొమెస్టిక్ ఎగ్జెమ్ట్ కేటగిరి (ఎన్‌డీఈసీ) కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జేసీ ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని భారత్, హెచ్‌పీసీ, ఐవోసీ కంపెనీల గ్యాస్ ఏజెన్సీలకు పాఠశాలలను కేటాయించి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని



డీఎస్‌వో సుబ్రహ్మణ్యం

డీఎస్‌వో సుబ్రహ్మణ్యంను బుధవారం ఆదేశించారు. జిల్లాలో 2,851 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను గ్రౌండింగ్ చేయించనున్నామని డీఎస్‌వో సుబ్రహ్మణ్యం బుధవారం 'న్యూస్‌టుడే'తో తెలిపారు. ఒక్కో గ్యాస్ కనెక్షన్‌కు రూ.1450 డిపాజిట్ ధర, రూ.150 రెగ్యులేటర్, రూ.179 ట్యూబ్, సగటున రూ.2,000, గ్యాస్ స్టౌవ్ మొత్తం కలిపి రూ.3,770 అవుతుందన్నారు. ఒక్కో సిలిండర్ రూ.576.50 ఇలా నెలకు ఐదారు సిలిండర్లయినా ఏజెన్సీకి ఇవ్వనున్నారని డీఎస్‌వో వెల్లడించారు. గ్యాస్ కనెక్షన్ ధరలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెల్లిస్తారన్నారు. ఇప్పటికే ఆయా ఆయిల్ కంపెనీలకు, ఏజెన్సీలకు పాఠశాలల జాబితా పంపామన్నారు.

వరుణుడు 'వరి'ంచలేదు

★ ఖరీఫ్‌లో సాగు నీరు లేనట్లేనా..
★ ఎల్లెల్సీ పరిధిలో వరి సాగుపై నీలినీడలు
★ ప్రత్యామ్నాయ పంటలపై అధికారుల ప్రచారం
★ అన్నదాతలకు ఏటా అపారనష్టం


పశ్చిమ పల్లెల వరప్రదాయిని తుంగభద్ర జలాశయం. ఇక్కడినుంచి దిగువ కాల్వ ద్వారా జిల్లావాసులకు తాగు.. సాగునీరు అందుతుంది. దశాబ్దం కిందటి వరకు రెండు, మూడు పంటలకు సాగు నీరు అందించిన ఎల్లెల్సీ ప్రస్తుతం ఒక్క పంటకు నీరు వదలలేని దుస్థితి. గతేడాది వరి సాగు చేసిన రైతులను దృష్టిలో ఉంచుకొని ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి ద్వారా నీరు అందించి ఆదుకున్నారు. ఈసారి జలాశయంలో నీరు ఉన్నప్పటికీ విడుదలలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో కేవలం తాగునీటికే ప్రాధాన్యమివ్వాలంటూ నిర్ణయించి రైతుల ఆశలపై నీళ్లు చల్లేశారు. ఇప్పటికే వరి నార్లు వేసుకున్నవారు తీవ్రంగా నష్టపోయారు.

న్యూస్‌టుడే-హాలహర్వి

జిల్లాలో తాగు, సాగునీటికి ప్రధాన వనరు దిగువ కాల్వే. దీని కింద సుమారు 1.50 లక్షలకుపైగా ఆయకట్టు ఉంది. అందుకు తగ్గట్టుగానే నానాయకట్టు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఆయకట్టు భూమిలో అధిక శాతం మంది వరి పంటను సాగు చేస్తున్నారు. గత మూడేళ్లుగా తీవ్ర వర్షభావ పరిస్థితుల నేపథ్యంలో కర్ణాటకలోని తుంగభద్ర జలాశయంలో నీటి లభ్యతకు తగినట్లుగానే నీటిని విడుదల చేసేవారు. ఫలితంగా కొంతైనా వరి దిగుబడులు వచ్చేవి. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సాగు చేసేందుకు అవకాశం లేదని మూడు రోజుల కిందట జరిగిన ఐసీసీ సమావేశంలో బోర్డు అధికారులు తేల్చేశారు. ఈ నిర్ణయంతో పంటలు సాగుకు ఎంతగానో ఎదురుచూస్తున్న రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లైంది.

డ్యాంలోకి నీరు వస్తున్నా..

దిగువ కాల్వకు ఖరీఫ్, రబీలలో కలిపి 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో సుమారుగా 80 శాతానికిపైగా వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు. గతేడాది ఈ సమయానికి రైతులు నాట్లు వేసి ఒక దఫా ఎరువులు, మందులను సైతం పిచికారీ చేసేశారు. ఈ ఏడాది జలాశయం ఎగువన తీవ్ర వర్షాభావం ఏర్పడడంతో డ్యాంకు నీటి రాక పూర్తిగా ఆగిపోయింది. నెల రోజుల కిందటి వరకు తాగునీటికి సైతం అల్లాడాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదిహేను, ఇరవై రోజుల నుంచి డ్యాం ఎగువన వర్షాలు పడుతుండడంతో తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో రాక ప్రారంభమైంది. ఫలితంగా నెల రోజుల నుంచి సుమారు 36 టీఎంసీల వరకు వచ్చి చేరింది. గత నెల 15న 14 టీఎంసీల నీరే నిల్వ ఉండేది. ఈనెల 13వ తేదీనాటికి సుమారు 36 టీఎంసీలు రాగా.. ప్రస్తుతం 50 టీఎంసీలు చేరడం విశేషం. నీరు ఆశాజనకంగా రావడంతో వరి, ఇతర వాణిజ్య పంటలు సాగు చేసుకోవచ్చని ఆంధ్రా, కర్ణాటక రైతులు భావించారు. కానీ మూడు రోజుల కిందట జరిగిన ఐసీసీ సమావేశంలో ప్రస్తుతం తాగు నీటికే ప్రాధాన్యమివ్వాలని, సాగునీరు వదిలే విషయమై మరోసారి సమావేశం ఏర్పాటుచేసి చర్చించుకొని నీటి విడుదలపై నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు.



హాలహర్వి పరిధిలో బీళ్లుగా పొలాలు

ఆరుతడి పంటలపై ప్రచారం

ఈ ఏడాది దిగువ కాల్వకు నీటి విడుదల కష్టమని భావించిన అధికారులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలంటూ గ్రామాల్లో చాటింపు వేస్తున్నారు. కానీ రైతులు ఇవేమీ పట్టించుకోకుండా నీటి తడుల పంటలపైనే మొగ్గు చూపుతున్నారు. నీటి విడుదలపై అనుమానాలు ఉన్న నేపథ్యంలో జొన్న, సజ్జ, కొర్ర, తృణా ధాన్యాలు వేసుకోవాలని అధికారులు సూచించారు. మరోవైపు ఇప్పటికే పలువురు రైతులు వందలాది ఎకరాల్లో నారుమళ్లు వేసుకొన్నారు. నీటి విడుదల జరగకపోవడంతో వారు పెద్దఎత్తున నష్టపోయే పరిస్థితి నెలకొంది.




నీరు లేక ఒట్టిపోయిన దిగువ కాల్వ

నీటి విడుదలలో నిర్లక్ష్యం

గతేడాది 38, 40 టీఎంసీల నీటి నిల్వ ఉన్న సమయంలో జలాశయం అధికారులు సాగునీటిని విడుదల చేశారు. అనంతరం డ్యాంకు ఇన్‌ఫ్లో పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది నీరు విడుదల కాకముందే ఇన్‌ఫ్లో వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సాగు నీటిని విడుదల చేయొచ్చు. ఐసీసీ సమావేశంలో కేవలం తాగునీటికి ప్రాధాన్యమిస్తున్నామంటూ చెప్పి సమావేశాన్ని ముగించేశారు. ప్రస్తుతం డ్యాంలో 50 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వీటిని సాగు కోసం విడుదల చేస్తే భవిష్యత్తులో వర్షాలు రాకుంటే తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. గతేడాదిలో చేసిన తప్పులు ఈ ఏడాది పునరావృతం కాకుండా ఉండేందుకు సాగు నీటిని విడుదల చేయడంలో బోర్డు అధికారులు ఆలస్యం చేస్తున్నారు. గతేడాది ఈ సమయంలోనూ 50 టీఎంసీలే నీరు ఉండేదని, అప్పుడు విడుదల చేసిన నేపథ్యంలో ఈసారి సైతం ఇవ్వాలంటూ అన్నదాతలు విన్నవిస్తున్నారు.

ఐఏబీ సమావేశమే కీలకం



జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఐఏబీ సమావేశం నిర్వహణపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. నీటిపారుదల సలహామండలి సమావేశంలో ప్రజాప్రతినిధులు, నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొని డ్యాం నుంచి నీరు విడుదలపై చర్చిస్తారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కేవలం అధికారుల మాత్రమే హాజరయ్యేలా నీటి పారుదలశాఖ అధికారులు చర్యలు తీసుకొంటున్నారు. జిల్లా సర్వోన్నతాధికారి అధ్యక్షతన త్వరలో ఐఏబీ సమావేశం ఏర్పాటుకానుంది. ఇందులోనైనా సాగునీటి విడుదలపై చర్య తీసుకుంటారా అని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

అధికారులు వెంటనే స్పందించాలి - రమేష్, చింతకుంట



తుంగభద్ర జలాశయం నుంచి దిగువ కాల్వకు నీరు విడుదలపై జిల్లా అధికారులు స్పందించాలి. గత రెండు మూడేళ్లుగా దిగువ కాల్వకు సక్రమంగా నీరు రాకపోవడంతో పెట్టిన పెట్టుబడులు సైతం రాని పరిస్థితి నెలకొంది. ఈసారైనా దిగువ కాల్వకు సకాలంలో నీరు వస్తుందని ఆశించినా నిరాశే ఎదురవుతోంది. ఇప్పటికే చాలా మంది నీరు విడుదల చేస్తారని భావించి నారుమడులు సైతం వేసుకొన్నారు. విడుదల ఆలస్యమైతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

నీరు రాకుంటే వలసలే గతి - సిద్ధప్ప, జె.హోస్పల్లి



దిగువ కాల్వను నమ్ముకొని చాలామంది రైతులు జీవనం సాగిస్తున్నారు. గత రెండేళ్లుగా తీవ్ర వర్షాభావానికితోడు సరైన సమయంలో నీరు రాకపోవడంతో చాలా మంది నష్టపోయారు. ఈసారైనా సకాలంలో నీరు వచ్చి పంటలు సాగు చేసుకోవచ్చని భావిస్తున్న తరుణంలో అధికారుల నిర్ణయంతో పరిస్థితి దయనీయంగా మారింది. దిగువ కాల్వకు నీరు రాకుంటే రైతులకు వలసలే గతవుతుంది. దీనిపై మన ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఉంది.

నీట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: కర్నూలులో నీట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రాల సాధన కమిటీ నాయకులు డిమాండు చేశారు. బుధవారం ఎంపీ బుట్టా రేణుకను ఆమె స్వగృహంలో కలసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు డా.మనోరాజ్ మాట్లాడుతూ కర్నూలు వైద్యవిద్యకు పెట్టింది పేరని, నీట్ పరీక్ష కేంద్రం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 6 కేంద్రాలు ఉండగా గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 8, మహారాష్ట్రలో 11 ఉన్నాయని, పరీక్ష రాసే విద్యార్థులు ఆ రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలో ఎక్కువమంది ఉన్నారన్నారు. వైద్య ఆరోగ్యమంత్రి హామీ రెండు సంవత్సరాల క్రితం కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారని.. కర్నూలులో కేంద్రం ఏర్పాటుచేస్తే అనంతపురం, కడప, బళ్లారి, రాయచూరు, గద్వాల, వనపర్తి జిల్లాలకు అనూకులంగా ఉంటుందన్నారు. సమస్యను సావధానంగా విన్న ఎంపీ ఇందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారని కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహా, సలహాదారు చెన్నయ్య, లింగేశ్వరరెడ్డి, గడిగ ప్రసాద్, ఉపాధ్యక్షులు ప్రసాద్‌శర్మ, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

★ షేక్ జఫ్రీన్‌కు అభినందనలు : డెఫ్ ఒలింపిక్స్‌లో లాన్ టెన్నిస్ విభాగంలో రజత పతకం సాధించిన షేక్ జఫ్రీన్‌ను ఎంపీ బుట్టా రేణుక బుధవారం అభినందించారు. పతకంతో జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారని, ఆసక్తి ఉంటే క్రీడల్లో ఎవరైనా రాణించవచ్చని నిరూపించారని ప్రశంసించారు. రాబోవు రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

పురుగుల మందుతాగి వ్యక్తి మృతి



మృతి చెందిన జానకి రాముడు

కంబదహాల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కంబదహాల్ గ్రామానికి చెందిన టి.జానకి రాముడు (45) బుధవారం పురుగుల మందు తాగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏఎస్సై రాధాకృష్ణ సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకున్నారు. మృతుడు మూడు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడేవాడన్నారు. కడుపునొప్పి తీవ్రంగా ఉండటంతో భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగినట్లు చెప్పారు. పరిస్థితి విషమించడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

తెదేపా రుణం తీర్చుకొందాం

★ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దేవన్న

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: మాలల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసిన తెదేపాకు ఓట్లేసి రుణం తీర్చుకొందామని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కె.దేవన్న పిలుపునిచ్చారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆయన బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికలో మాలలంతా సైకిల్ గుర్తుకే ఓటువేసి అఖండ మెజార్టీతో తెదేపాను గెలిపించాలన్నారు. వారంరోజులుగా నంద్యాలలో తెదేపాకు మద్దతుగా ప్రచారం చేస్తున్నామన్నారు. నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసినంత అభివృద్ధి ఏ నాయకుడూ చేయలేదని కొనియాడారు. తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బనగానపల్లె అధ్యక్షుడు తిరుపాల్, పాములపాడు, సంజామల, కొలిమిగుండ్ల మండలాల అధ్యక్షులు రాజబాబు, జయరాము, స్వామిదాసు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య

పి.చింతకుంట (ఆళ్లగడ్డ), న్యూస్‌టుడే: దేవరాయపురం గ్రామానికి చెందిన రాజేశ్వరరెడ్డి (65) అనే వ్యక్తి పంటలు ఎండిపోవడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. ఒక ఎకరా సొంతంగా సాగు చేయడంతోపాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశారు. వర్షాభావం వల్ల పంట ఎండిపోవడంతో నష్టం వచ్చింది. అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం మందు గుళికలు మింగి అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఇతడిని మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. రైతు కుమారుడు మహేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వారు తెలిపారు.

ప్రత్యామ్నాయ విత్తుకు వందశాతం రాయితీ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసే రైతులకు వందశాతం రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈమేరకు జిల్లా వ్యవసాయాధికారులు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక నివేదికను, అవసరమైన విత్తనాల కేటాయింపులు, రకాలు తదితర సమగ్ర సమాచారం ఆవశ్యకతను రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్‌కు నివేదించారు. వీటిని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రస్తుతం కొర్ర, ఉలవల విత్తనాలకు వందశాతం రాయితీతో రైతులకు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన పంటలకు త్వరలో అనుమతులు జారీ చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నట్లు వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ బుధవారం వెల్లడించారు. మొత్తం 32,850 హెక్టార్లకుగాను 3,212.96 క్వింటాళ్ల విత్తనాల అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఉలవలు, కొర్రలు, అలసందలు, పశుగ్రాస జొన్న విత్తనాలకు వందశాతం రాయితీ ఇచ్చిందని, కంది, మినుములు, పొద్దుతిరుగుడు, హైబ్రిడ్ జొన్న, హైబ్రిడ్ సజ్జ విత్తనాలకు వందశాతం ఉంటుందని, ఒకటిరెండు రోజుల్లో వందశాతం రాయితీకి సంబంధించిన యాప్‌ను రూపొందించనున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలో కొర్రలు, ఉలవల విత్తనాల పంపిణీకి సిద్ధంగా ఉన్నామని, మిగిలిన విత్తనాలు జిల్లాకు రావాల్సి ఉందన్నారు. ఒక్కో రైతుకు ఎన్ని ఎకరాలకు రాయితీ విత్తనాలు ఇవ్వనున్నారు.. గత ఖరీఫ్‌లో ఇచ్చిన రైతులకు ఇస్తారా లేదా అన్నది తేలాల్సి ఉందన్నారు.

వ్యవసాయశాఖ జేడీఏ పంపిన నివేదిక ఇలా

పంట	విత్తన రకం	విత్తనం (క్విం)	విస్తీర్ణం(హె)
కంది	పీఆర్‌జీ-158,	247.01	2471
	ఐసీపీఎల్-85063,87119	----	--
మినుములు	పీయు 31	284	1220
సజ్జ	ఐసీటీపీ 8203	226.7	4533
పెసలు	ఎల్‌జీజీ 460	25	125
పొద్దుతిరుగుడు	ఎన్‌డీఎస్‌హెచ్ 1, (కేబీఎస్‌హెచ్ 1, డీఆర్ఎస్‌హెచ్ 1, కేబీఎస్‌హెచ్ 44)	103	2051
జొన్న	సీఎస్‌హెచ్ 9,12,13,14	1711	17105
కొర్ర	ఎస్ఐఏ 3085	151.05	3022
మొక్కజొన్న	కేహెచ్ 510, డీహెచ్ఎం 115	328	1640
ఉలవలు	స్థానిక రకం	136.66	683.3
మొత్తం	--------	**3212.96**	**32,850**

'గుర్తు'కొస్తున్నాయ్



జన సందోహం మధ్య డిజిటల్ తెరపై ప్రచారం

వంగవీటి వందనం



వైకాపా తరఫున ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా

ప్రచారం.. నాకు నీళ్లు తాగినంత ఈజీ



ప్రచారంలో దాహం తీర్చుకుంటున్న బాలకృష్ణ

అమ్మకు చెప్పు.. ఓటెయ్యమని



నంద్యాలలోని గడ్డంపేటలో చిన్నారిని ఎత్తుకున్న జగన్

అమ్మా.. చేయి చూపవుగదా



పొలంలో మహిళతో మాట్లాడుతున్న కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

బరువైన అభిమానం



బాలయ్యకు గజమాల వేస్తున్న కార్యకర్త



ఎంత ఎత్తయినా.. ఎంతసేపైనా

బాలకృష్ణ ప్రచారానికి వచ్చిన అభిమానులు, ఓటర్లు

నేను ఈల వేస్తే.. ఓట్లు అధికమవుతాయ్

ర్యాలీలో ఈల వేస్తున్న సినీ హాస్యనటుడు వేణుమాధవ్

గల్లీ చిన్నది.. ఓటు పెద్దది

- పార్టీలకు అక్కడి నుంచే అద్దె కార్యకర్తలు
- తలరాతను మార్చే 20 శాతం ఓట్లు

నంద్యాల పట్టణంలోని 50 శాతం జనాభా మురికివాడల్లోనే నివసిస్తోంది. ప్రత్యేక శ్రేణి మున్సిపాలిటీ అయిన నంద్యాలలో 68 మురికివాడలు ఉన్నాయి. అధికారుల అంచనా ప్రకారమే ఇక్కడ 18,217 కుటుంబాలు నివసిస్తున్నాయి. అధికారిక దస్త్రాలకు ఎక్కని మరో 6 మురికివాడలు కూడా ఉన్నాయి. పేద, బడుగు, బలహీన వర్గాలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతాల్లోని ఓట్లు ప్రస్తుతం తెదేపా, వైకాపాలకు కీలకంగా మారాయి. ఈ ఓట్లు ఏటువైపు మొగ్గు చూపితే అటువైపు గెలుపు అవకాశాలు ఉంటాయనే విషయాన్ని ఇరుపార్టీలు కాదనలేని పరిస్థితి. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,18,858. పట్టణంలోని ఓట్లే 1,42,628. ఇందులో 30 వేల ఓట్లకుపైగా 68 మురికివాడల్లోనే ఉన్నాయి. పట్టణ శివారు, మధ్యలో, ప్రారంభంలో ఈ ఓట్లు ఉన్నాయి. ఈ వర్గంలో పోలయ్యే ఓట్ల శాతం కూడా ఎక్కువగానే ఉంటుంది. దీంతో తెదేపా, వైకాపాలు ఇక్కడ ముమ్మరంగా ప్రచారం సాగిస్తూనే తమ పార్టీ అవసరాలు, ప్రచారాల కోసం వీరిపై ఆధారపడుతున్నారు.



అంతటా వీరే ఆధారం

మురికివాడల ఓటర్లు రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనకారులుగా ఉండిపోతున్నారు. ఇక్కడ నివసించే ఓటర్లు ఎక్కువగా అసంఘటిత రంగ కార్మికులుగా ఉన్నారు. ప్రస్తుతం పనులేవీ లేకపోవడంతో ఖాళీగా ఉంటున్నారు. పార్టీల అభ్యర్థులతోపాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యులు ప్రచారానికి వస్తున్నప్పుడు వీరే వారి వెంట ఉండి జెండాలు మోయడంతోపాటు గట్టిగా నినాదాలు చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి పార్టీ ప్రచార కరపత్రాలను ఇవ్వడంతోపాటు ఓటు వేయాలని అడుగుతున్నారు. మెడలో కండువాలు వేసుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఒకపూట ప్రచారానికి వీరికి రూ.200 వరకు పార్టీలు ఇస్తున్నాయి. వేళను బట్టి అల్పాహారం, భోజనం ప్యాకెట్లు అందిస్తున్నాయి. మరో వైపు వీరు ఓటర్లు కూడా కావడంతో ఈ క్రమంలోనే తమతోపాటు తిప్పుకొంటూ తమకే ఓట్లు వేయించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉప ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారిన పరిస్థితుల్లో ఇరు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు రోజుకు కనీసం ఒక్కసారైనా మురికివాడల్లో ప్రచారం నిర్వహిస్తున్న పరిస్థితుల్లో ఈ వర్గం ప్రస్తుతం కీలకంగా మారడంతో పాటు పార్టీలకు జవసత్వాలను సమకూర్చే స్థితిలోకి వెళ్లిపోయారు.

పెద్ద సంఖ్యలో మురికివాడలు

పట్టణంలో పెద్ద సంఖ్యలో మురికివాడలున్నాయి. 10 ఏళ్ల క్రితం వరకు 42 ఉండగా, ఆ సంఖ్య క్రమంగా పెరిగి ప్రస్తుతం 68కి చేరింది. అరుంధతినగర్, మాల్‌దారపేట, నడిగడ్డ, చాంద్‌బాడా, ఘట్టాలనగర్, ఇస్లాంపేట, బొగ్గులైన్, విజయనగరం కాలనీ, మూలసాగరం, డేనియల్‌పురం, సలీంనగర్, నివర్తినగర్, ఏకలవ్యనగర్, శ్యాంనగర్, చామకాల్వ శ్రమదానం వంతెన, సుందరయ్యనగర్, ఆర్ఎస్ రోడ్డు, దేవనగర్, ఫరూక్‌నగర్, జగజ్జననీనగర్, గుడిపాటిగడ్డ, ఉప్పరిపేట, తోటలైన్, కరిముల్లానగర్, సాధిక్‌నగర్, నూనెపల్లె, బొమ్మలసత్రం, వీసీ కాలనీ, గాంధీనగర్, బుడగజంగాల కాలనీ, సుద్దులపేట తదితర ప్రాంతాలు మురికివాడలుగా గుర్తింపు పొందాయి. పట్టణంలో ప్రతి ప్రాంతాన్ని ఆనుకుని ఇవి ఏర్పడ్డాయి. దీంతో ఇక్కడ ఓట్లు కూడా గత కొన్నేళ్లుగా కీలకంగా మారాయి. ఈ వర్గం ఓట్లను కాదనుకుని తెదేపా, వైకాపాలు ముందుకు పోలేని పరిస్థితుల్లో అన్ని హంగులను ఇక్కడ సమకూరుస్తున్నారు. వైకాపా తమ పార్టీ అధ్యక్షుడు జగన్‌ను కూడా స్వయంగా మురికివాడల్లో తిప్పడంతోపాటు పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యేలు నాయకులు స్వయంగా ఇక్కడ ప్రచారం చేశారు. తెదేపా తరఫున మంత్రి అఖిలప్రియతోపాటు పార్టీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి, కుటుంబ సభ్యులు, మంత్రులు, ముఖ్య నాయకులు ప్రచారం చేశారు. ఈ వార్డులకు ఇరు పార్టీలు ప్రత్యేకంగా ప్రతినిధులను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా కార్యక్రమాలకు జనాలను తరలించడంతోపాటు ప్రచారంలో వెంట ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



పట్టణంలోని ఒక మురికివాడ

అరకొర సౌకర్యాలు.. ఒక మనిషి ఎదురైతే మరో మనిషి స్వేచ్ఛగా వెళ్లలేని ఆ ప్రాంతాలు ప్రస్తుతం సందడిగా కనిపిస్తున్నాయి. ఇళ్లపై పార్టీల జెండాలు, ఆ వ్యక్తుల తలపైన పార్టీల టోపీలు, మెడలో కండువాలతో పండగ వాతావరణం అక్కడ అగుపిస్తుంది. ఇంత వరకు వెలుగులు లేని ఆ కుటుంబాల్లో నేడు ప్రత్యేక జోష్ కనిపిస్తోంది. ఏదో ఒక పార్టీ నాయకులు ఉదయం, సాయంత్రం వేళల్లో అక్కడ ప్రత్యక్షమై గడప గడపకు పని గట్టుకుని తిరుగుతున్నారు.

- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

విచ్చలవిడిగా వ్యయం

ప్రధాన పార్టీలు మురికివాడల్లో పెద్ద ఎత్తున డబ్బులను కుమ్మరిస్తున్నాయి. ప్రచారానికి కూలీలను ఇక్కడి నుంచి తీసుకువస్తున్న ఇరు పార్టీలు అదే సమయంలో ఇక్కడ ఓట్ల కొనుగోలుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఒకవైపు ఇక్కడ విస్తృతంగా ప్రచారం చేస్తూనే, తాము గెలిస్తే ఫలాన సమస్యను తీర్చడంతోపాటు పెద్ద ఎత్తున తాయిలాలు ఇస్తామని చెబుతున్నాయి. ఓటు తమకే అంటూనే ఇక్కడి చోటాలను ప్రసన్నం చేసుకుంటున్నాయి. గతంలో ఇక్కడ ఏ పార్టీని, వ్యక్తిని ఆదరించారో తెలుసుకుని ఆ ప్రకారం తమ వ్యూహాలను అమలు పరుస్తున్నాయి. ప్రధానంగా ఇక్కడి ఓటర్లు దినసరి కూలీలుగా ఉంటుండటంతో వారు పని చేసే ప్రాంతం, దాని యజమానిని తెలుసుకుని అక్కడి నుంచి ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఓట్ల పండగలో ప్రధాన పాత్ర వహించే డబ్బు పంపకాలు కూడా ఇక్కడ పకడ్బందీగా సాగేందుకు ముందు నుంచే ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో కుటుంబాల వారీగా ఓట్ల సంఖ్యను తెలుసుకుని స్థానిక కార్యకర్తలు నియోజకవర్గం అధిష్ఠానానికి తెలిపారు. ఈ ప్రాంతాల్లో పాగ వేయడానికి ఇప్పటికే ఒక పార్టీ మహిళలకు బొట్టుబిళ్లలను పంపిణీ చేసింది. మరో పార్టీ రోజువారి ఖర్చులతో వారిని ఆకర్షిస్తోంది. ఇరుపార్టీలు మద్యాన్ని విచ్చలవిడిగా అందజేస్తున్నారు. కార్యాలయంలో ఉన్నవారికి, ప్రచారంలో పాల్గొన్న వారితోపాటు తమ వారు అన్న గుర్తింపు తెచ్చుకున్న వారందరికీ రోజూ ఇక్కడ మద్యం పంపిణీ సాధారణంగా మారిపోయింది.

ఆకర్షణకు ఇదో నిలువెత్తు



విచిత్ర వేషధారణలో వైకాపా అభిమాని

పార్టీ వేరైనా సైకిల్ కావాల్సిందే!



విజయవాడ నుంచి సైకిల్‌పై నంద్యాలకు వచ్చిన పేర్ల సాయిరాం గుప్తా



ఎన్నికలొస్తే చాలు ఎవరెవరు.. ఎంతెంత ఇస్తారన్నదే ప్రచారం సాగుతుంటుంది. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు నిత్యం ఇళ్ల చుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్నారు. ఈ పార్టీ వారు ఇంత డబ్బులు ఇచ్చారంటే.. ఆ పార్టీవారు అంతకన్నా ఎక్కువ ఇచ్చారంటూ.. పుకార్లు షికార్లు చేస్తుంటాయి.. ఏదైమైనా ఎన్నికల్లో డబ్బుల ప్రభావం ఏవిధంగా ఉంటుందో తెలిపే ఆసక్తికర చిత్రాన్ని గోనెగండ్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సర్వేశ్వర ఆచారి గీశారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

ఓటేస్తానని.. చేతిలో చెయ్యేసి చెప్పు



ఓటరుతో కరచాలనం చేస్తున్న ఆదోని తెదేపా నేత ఉమాపతి నాయుడు

ఎలాగైనా.. బాలయ్య బాబును చూడాలి



బాలకృష్ణ ప్రచారానికి బొమ్మలసత్రానికి వస్తున్న మహిళలు

'పండ'ంటి ప్రచారం



పండ్ల వ్యాపారిని ఓటు అడుగుతున్న ఆదోని తెదేపా నాయకులు

బాలకృష్ణ హీరో.. వీరు 'సంగీత' దర్శకులు



బాలకృష్ణ ప్రచారంలో డ్రమ్స్ కొడుతున్న యువకులు

'రోజా' పరిమళాలు వెదజల్లునా



ఓటర్లకు నమస్కరిస్తున్న సినీ నటి, వైకాపా ఎమ్మెల్యే రోజా

కాంగ్రెస్‌పై 'కృప' చూపుతారా



మాట్లాడుతున్న మాజీ మంత్రి కిల్లి కృపారాణి

మామిడి.. కరవు కోరలివిన పడి



ఈ చిత్రంలో కొట్టేస్తున్న మామిడి తోట తిరునాంపల్లికి చెందిన దామోదరరెడ్డి అనే రైతుది. ఇది నాగులు ఎకరాల్లో ఉంది. మూడేళ్లుగా నష్టాలు తప్ప లాభాలు లేవు. ఏటా దాదాపు రూ.50 నుంచి రూ.70 వేలు వరకు ఖర్చు చేశారు. అయినా ప్రయోజనం లేదు. అయినా సరే తోటలను కాపాడుకుందామనుకుంటే ఈ ఏడాది వర్షాభావంతో తోటలోని చెట్లు ఎండిపోయాయి. దీంతో చేసేదేమి లేక మామిడి చెట్లును నరికివేయించారు. చెట్లను కొట్టేయడానికి ఎకరాకు రూ.3 వేలు ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోయారు. పొలంలోని దాదాపు మూడెకరాల్లో 150 చెట్లు కొట్టేశారు. నీరు పడుతుందేమోనని 6 బోర్లు వేసి రూ.3 లక్షల అప్పులపాలయ్యారు.



ఇతని పేరు గిడ్డారెడ్డి. ఆరు ఎకరాల్లో మామిడి తోట పెంచారు. అయితే నీళ్లు లేక చెట్లు ఎండిపోయాయి. 15 ఏళ్ల వయస్సున్న చెట్లను రక్షించుకొనేందుకు 10 బోర్లు వేయించారు. వర్షాభావంతో నీరు పడలేదు. దీంతో రూ. 6 లక్షల అప్పు అయింది. చేసేది ఏమీ లేక చెట్లను తొలగించారు. మూడేళ్లుగా మామిడి కాపు లేకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని తోటలను తొలగించారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న మామిడి చెట్టు వయస్సు 20 ఏళ్లు. బాగా కాపు కాస్తే ఏటా రూ. 3 నుంచి రూ.4 వేల ఆదాయం వస్తుంది. అయితే ప్రస్తుతం వర్షాభావంతో నీరు లేక ఆ చెట్టు ఎండిపోయింది. ఇప్పుడు ఆ చెట్టు విలువ కేవలం రూ. 25 మాత్రమే పలికింది. గత్యంతరం లేక తొలగించారు.


మూడేళ్లుగా మామిడి రైతులకు నష్టాలు వచ్చాయి. అయినా కంటికి రెప్పలా కాపాడుకున్న తోటలను కాపాడుకుందామనుకుంటే ఈ ఏడాది వర్షాభావంతో చెట్లు ఎండిపోతున్నాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతులు చిన్న పిల్లలా సాకిన చెట్లును నరికివేస్తున్నారు. దీంతో వారి కళ్లలో నీటిసుడులు తిరుగుతున్నాయి. ఆదుకుంటాయనుకున్న తోటలు కరవుతో రైతును కుదేలు చేశాయి. డోన్ పరిధిలో దాదాపు 500 ఎకరాలలో మామిడి తోటలను రైతులు కొట్టేశారు. ఉద్యాన శాఖ అధికారుల నుంచి కర్షకులకు ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదు. ఈనేపథ్యంలో మామిడి రైతుల కన్నీటి వ్యథలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

– న్యూస్‌టుడే, డోన్

- మూడేళ్లుగా వెంటాడిన నష్టాలు
- రూ. 25 కోట్లు నష్టం
- వర్షాభావంతో ఎండిపోతున్న చెట్లు
- ఆదుకోవాలని రైతుల విన్నపం
- 200 హెక్టార్లలోని చెట్లు తొలగింపు

జిల్లాలో దాదాపు 10 వేల హెక్టార్లలో మామిడి తోటలు ఉన్నాయి. వీటిలో డోన్ నియోజకవర్గ పరిధిలోనే 6 వేల హెక్టార్లలో మామిడి తోటలు ఉన్నాయి. వీటిలో ఈ ఏడాది వర్షాభావంతో 200 హెక్టార్లలోని తోటలు తొలగించారు. దాదాపు రూ. 25 కోట్ల విలువ చేసే తోటలను రైతులు కోల్పోయారు.

● డోన్ మండల పరిధిలో కొత్తకోట, తిరునాంపల్లి, నక్కవాగులపల్లి, కోట్రాయి, దేవరబండ, ఓబులాపురం, మల్యాల తదితర గ్రామాల్లో రైతులు మామిడి తోటలను తొలగించారు.



ప్రాణాలు పోతున్నట్లు అనిపించింది

– తిరుమలరెడ్డి, మామిడిరైతు, తిరునాంపల్లి.



చిన్నపిల్లలను పెంచుకున్న రీతిలో మామిడి చెట్లను పెంచాం. కళ్ల ముందే ఎండిపోతుంటే ప్రాణాలు పోతున్నట్లు అనిపించింది. మూడేళ్లుగా కాపు లేకున్నా చెట్లను కాపాడుకుంటూ వచ్చాం. అయినా వర్షాభావంతో చెట్లు ఎండిపోయాయి. దీంతో పంటలు వేసుకొనేందుకు వాటిని కొట్టివేయాల్సి వస్తోంది. చెట్లను తొలగించడానికి ఎకరాకు రూ. 3 వేల దాకా ఖర్చు వస్తోంది.

ప్రభుత్వం ఆదుకోవాలి : కేశవులు, కొత్తకోట.



మామిడి తోటలు వేసుకొని నష్టపోయి తొలగించుకుంటున్న రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదకోవాలి. మూడు ఎకరాల్లో ఉన్న 150 చెట్లు తొలగించాం. ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. లేకుంటే ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి నెలకొంది.

40 మంది కార్మికులకు టైఫాయిడ్, మలేరియా

సుగాలిమెట్ట (పాణ్యం), న్యూస్‌టుడే: మండలంలోని సుగాలిమెట్ట గ్రామ సమీపంలో గాలేరు నగరి కాల్వ నిర్మాణ పనులు చేస్తున్న 40 మంది కార్మికులకు మలేరియా, టైఫాయిడ్ రోగాలు వచ్చినట్లు ఈవోఆర్డీ రమణ తెలిపారు. కార్మికులు నివాసం ఉంటున్న క్యాంప్‌ను వైద్య సిబ్బందితో సందర్శించి బుధవారం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి శస్త్ర చికిత్సలు అందించినట్లు చెప్పారు. మలేరియా, టైఫాయిడ్‌తో బాధ పడుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు, శాంతిరాం ఆసుపత్రికి తరలించామన్నారు. క్యాంప్ చూట్టు ఉన్న మురుగు నీటి గుంతలను పూడ్చి వేయించామన్నారు. బీహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడే నివాసం ఉండి కాల్వ నిర్మాణ పనులకు వెళ్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదర్శనరావు, మలేరియా వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, సుజాత పాల్గొన్నారు.

చౌక బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు



డీలర్ల సమావేశంలో పాల్గొన్న తహసీల్దారు తిరుపతి సాయి


బనగానపల్లి, న్యూస్‌టుడే : పేద ప్రజల బియ్యం పక్కదారి పడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు తిరుపతి సాయి హెచ్చరించారు. బుధవారం 'ఈనాడు'లో పేదోడి బియ్యానికి రెక్కలు అనే శీర్షికతో వెలువడిన కథనానికి ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాపారులపై నిఘా ఉంచుతున్నామని హెచ్చరించారు. డీలర్ల నుంచి బియ్యం పక్కదారి పట్టినట్లు తెలిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. పేద ప్రజలకు సక్రమంగా బియ్యం అందించాలని సూచించారు. పౌర సరఫరాల గోదాం నుంచి సక్రమంగా డీలర్లు బియ్యం తీసుకెళ్లాలని కోరారు. వేలిముద్రలు పడని లబ్ధిదారులు జాబితా తయారు చేసి ఇస్తే వెంటనే బియ్యం పంపిణీ చేసేందుకు అనుమతులు ఇస్తామని ఆయన చెప్పారు.

జిల్లాలో 5.6 మి.మీ వర్షపాతం నమోదు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం గోస్పాడు మండలంలో అత్యధికంగా 48.2 మి.మీ వర్షం కురవగా, డోన్ 37.2, పత్తికొండ-34.6, రుద్రవరం 32.8, దొర్నిపాడు 28.2, ఉయ్యాలవాడ 15.6, హొళగుంద, శిరువెళ్ల 14.2, కోవెలకుంట్ల, బనగానపల్లె 10.2, మొత్తం 25 మండలాల్లో 305 మి.మీ వర్షం కురిసింది. జిల్లా సగటున 5.6 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. ఈనెల సాధారణ వర్షపాతం 135 మి.మీ కాగా ఇప్పటి వరకు 58.5 మి.మీ వర్షం కురిసింది. -57శాతం వర్షపాతం లోటు ఉంది.

పత్తిలో గులాబిరంగు పురుగు ఉద్ధృతి

☛ క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం ☛ రాయితీపై బుట్టలు, ఎరలు



పత్తిలో గులాబిరంగు పురుగు ఉద్ధృతిని గమనిస్తున్న వ్యవసాయాధికారులు (దాచిన చిత్రం)

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో నీటిపారుదల కింద సాగైన పత్తిలో గులాబిరంగు పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. అన్ని రకాల బిటీ పత్తి వంగడాల్లో గులాబిరంగు కాయతొలుచు పురుగు ఉనికిని గమనించారు. గొంగలి పురుగు గుడ్డు నుంచి వెలువడిన వెంటనే పూత, కాయ లోపలి భాగాల్లోకి చొచ్చుకెళ్లి నష్టాన్ని కలుగజేస్తుంది. ఈ పురుగు ఆశించిన పూలు విచ్చుకోక, గుడ్డి పూలుగా మారుతాయి. పురుగు దశను పూర్తిగా కాయలోనే గడుపుతుంది. ఫలితంగా కాయలు పక్వానికి రాకముందే పగిలిపోతాయి. దీంతో దూది నాణ్యత, దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయి. కాయ తొలుచు పురుగుల నివారణకు వాడే సస్య రక్షణ మందులు వాడి దీన్ని నివారించడం కష్టసాధ్యమవుతుంది.

జిల్లాలో పత్తి సాధారణ సాగు 2,08,221 హెక్టార్లు కాగా గత ఏడాది 2 లక్షల హెక్టార్లలో పత్తి సాగయ్యింది. ప్రస్తుతం ఈ ఖరీఫ్‌లో 1,97,699 హెక్టార్లలో (95శాతం) సాగయ్యింది. ఆదోని డివిజన్, నంద్యాల డివిజన్లలో పత్తి ఎక్కువగా సాగయ్యింది.

❍ గులాబి రంగు పురుగు ఉద్ధృతిపై విస్తృత ప్రచారం కల్పించాలని, లింగాకర్షక బుట్టలు, ఎరలను పత్తి పంటలో ఏర్పాటుచేసి పురుగును అదుపు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనరేట్ నుంచి జేడీఏ కార్యాలయానికి ఆదేశాలు వచ్చాయి. వ్యవసాయశాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం నుంచి జేడీఏ, ఏడీఏలు, మండల వ్యవసాయాధికారులు, ఏఈవోలు, ఎంపీఈవోలు గ్రామాల్లో పర్యటించనున్నారు. వ్యవసాయశాఖ ఇప్పటికే కరపత్రాలను ముద్రించింది. దీనికితోడు గత ఏడాది జిల్లాకు మంజూరు చేయగా మిగిలిపోయిన లింగాకర్షక బుట్టలు, ఎరలను పత్తి పొలాల్లో ఏర్పాటు చేయించే చర్యలు చేపట్టారు.

❍ **లింగాకర్షక బుట్టలు, ఎరలు :** గత ఏడాది జిల్లాకు లక్షకు పైగా లింగాకర్షక బుట్టలు, ఎరలను రాష్ట్ర వ్యవసాయశాఖ సరఫరా చేసింది. అందులో 55 వేల లింగాకర్షక బుట్టలు ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో మిగిలిపోయాయి. వాటిలో కర్నూలు సబ్ డివిజన్‌కు 10వేలు, ఆదోని సబ్ డివిజన్‌కు 15,750, ఓర్వకల్లుకు 2500 లింగాకర్షక బుట్టలను జేడీఏ ఉమామహేశ్వరమ్మ కేటాయించారు. మిగిలిన వాటిని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ప్రాంతంలో వినియోగించాలని వ్యవసాయాశాఖాధికారులకు ఆదేశించారు.

❍ ఒక లింగాకర్షక బుట్ట (డెల్టా ట్యాబ్స్) ఖరీదు రూ.33.39 కాగా ప్రభుత్వ 90 శాతం రాయితీపై రైతులకు అందిస్తుంది. బుట్ట రూ.3.34లకు రైతుకు అందించనున్నారు. ఒకఎర రూ.10.07 కాగా 90 శాతం రాయితీపోను రైతుకు రూపాయికి ఇవ్వనున్నారు. హెక్టారుకు పది లింగాకర్షక బుట్టలు, 40 ఎరలను సరఫరా చేయనున్నారు. పది లింగాకర్షక బుట్టలు, 20 ఎరలను 45 రోజుల వరకు పత్తి పొలంలో ఏర్పాటు చేయాలి. తర్వాత మరో 20 ఎరలను ఏర్పాటు చేయాల్సి ఉంది. అంటే ఇప్పటి నుంచి 90 రోజుల కాలానికి ఈ లింగాకర్షక బుట్టలు, ఎరలను రైతులకు అందించనున్నారు. హెక్టార్‌కు పది లింగాకర్షక బుట్టలు, 40 ఎరలు కలిపి రూ.750 కాగా 90 శాతం రాయితీ పోను రూ.75లకు రైతులకు అందించనున్నారు. పురుగు 250 మీటర్ల పరిధిలో తిరుగుతుందని, హెక్టార్‌కు పది లింగాకర్షక బుట్టలు సరిపోతాయని అగ్రానమి ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి, కర్నూలు సబ్ డివిజన్ ఏడీఏ ఏ.వి రమణారెడ్డిలు తెలిపారు. మంగళవారం నుంచి పత్తి సాగయిన ప్రాంతాల్లో వ్యవసాయాధికారులు, ఏఈవోలు, ఎంపీఈవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పత్తి పొలాలకు గులాబిరంగు పురుగు ఆశించకుండా ముందస్తు జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని వారు తెలిపారు.

141 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మకం

★ ఆరు కంపెనీల కేంద్ర బలగాల వినియోగం
★ 21 రాత్రి నుంచి మద్యం అమ్మకాల నిలిపివేత
★ ప్రలోభాలకు గురికాకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటేయాలి
★ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ



సమీక్షిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. ఉప ఎన్నికకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బందికి రెండో విడత ఈనెల 18న శిక్షణ ఇవ్వనున్నామని, 19వ తేదీన సూక్ష్మపరిశీలకులకు రెండో దఫా శిక్షణ ఉంటుందని వెల్లడించారు. వీరితోపాటు ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులను వెబ్‌క్యాస్టింగ్ నిర్వహణకు వినియోగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు వివరాలు వెల్లడించారు.

★ నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 141 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మకంగా (హైపర్ క్రిటికల్) ఉన్నాయని, ఇవన్నీ 49 ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. 74 సమస్యాత్మక (క్రిటికల్) కేంద్రాలు ఉండగా ఇవి 25 ప్రాంతాల్లో ఉన్నట్లు చెప్పారు. 27 ప్రాంతాల్లో ఉన్న 40 పోలింగ్ కేంద్రాలు మాత్రమే సాధారణంగా ఉన్నాయన్నారు.

★ కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు 6 కేంద్ర పోలీసు బలగాలను పంపుతోందన్నారు. ఒక్కో కంపెనీలో 85 నుంచి 120 మంది పోలీసులు ఉంటారన్నారు. వీరితోపాటు ఏపీ ఎస్పీ పోలీసులను ఉప ఎన్నికకు వినియోగిస్తున్నామన్నారు. వీరితోపాటు స్ట్రైకింగ్ ఫోర్స్ 7 బృందాలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 4 బృందాలు, షాడోపార్టీలు 20, మొబైల్‌పార్టీలు 28 వినియోగిస్తున్నామన్నారు.

★ పోలింగ్ కేంద్రంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, హోంగార్డులను ఉంచుతున్నామని, పోలింగ్ కేంద్రం బయట కేంద్రబలగాలు, ఏపీఎస్పీ పోలీసులు విధులు నిర్వహిస్తాయని ఆయన వెల్లడించారు.

★ అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని చిత్రీకరించేందుకు వెబ్‌క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ల్యాబ్‌ట్యాబ్‌లు కలిగిన 425 మంది ఇంజినీరింగ్ విద్యార్థులను గుర్తించామని, వీరితోపాటు 85 మంది వీఆర్వోలను, వీఆర్ఏలను వినియోగిస్తున్నామన్నారు.

★ పోలింగ్ విధులకు శ్రీశైలం, నందికొట్కూరు, కర్నూలు, పత్తికొండ, డోన్, ఓర్వకల్లుతోపాటు కోడుమూరు నియోజకవర్గంలో మొత్తం 18 మండలాల నుంచి 1630 మందిని ఎన్నికల విధులకు తీసుకుంటున్నామన్నారు.

★ సర్వేలు నిలుపుదల చేయమని చెప్పామని, ఇందుకు ఇప్పటికే ఆర్వో ఆదేశాలు జారీ చేశారన్నారు.

★ ఈనెల 21న సాయంత్రానికి ఎన్నికల ప్రచారం ముగుస్తుందని, ఆరోజు రాత్రి 7 గంటల నుంచి 23వ తేదీ రాత్రి 7 గంటల వరకు జిల్లా అంతటా మద్యం అమ్మకాలు నిలుపుదల చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎవరూ ప్రచారం చేయడానికి వీలులేదన్నారు.

కుల, మతాల పేరుతో ఓట్లు అడగవద్దు

నంద్యాల పట్టణం: కుల, మతాల పేరుతో ఓట్లు అడగవద్దని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. ఎస్సీ, మైనార్టీ కాలనీల్లో ప్రచారం నిర్వహించే సమయంలో అభ్యర్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బుధవారం రాత్రి ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్, ఎస్పీ గోపినాథ్ జెట్టి, ఎన్నికల కమిషన్ పర్యవేక్షకుడు హిమాంగ్ షు జ్యోతి చౌదరి, వ్యయ పరిశీలకుడు ముకాంబికేయన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రచారం నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ప్రచారం అనంతరం అభ్యర్థి వినియోగించే వాహనంలో ఐదు మంది మాత్రమే ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి సర్వేలు చేయకూడదన్నారు. ఎస్పీ మాట్లాడుతూ... పోలింగ్ రోజు కేంద్ర బలగాలు ఉంటాయన్నారు. స్థానిక సిబ్బందే కాకుండా ఇతర పోలీసులను వినియోగించనున్నామని తెలిపారు. పోలింగ్ సమయంలో నిర్ణయించిన ఏజెంట్ మాత్రమే బూత్‌లో ఉండాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద బీఎల్‌వో, కలెక్టర్, రిటర్నింగ్ అధికారి, ఎస్పీ, డీఎస్పీల చరవాణిల సంఖ్య ఉంటాయన్నారు. సమస్యలు వస్తే చరవాణికి సమాచారమందిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అభివృద్ధిపై మాట్లాడటానికి

రెండు పార్టీలకు అర్హత లేదు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: అభివృద్ధి నిరోధకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు అభివృద్ధిపై మాట్లాడటానికి అర్హత లేదని రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి అన్నారు. బుధవారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.



మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

. మూడేళ్ల కాలంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవడంలో చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. చంద్రబాబునాయుడు చేసిన 600 హామీల్లో కేవలం 12 హామీలు మాత్రమే అమలు చేశారని, తొలిరోజు చేసిన 5 సంతకాల అమలుకే దిక్కు లేదని విమర్శించారు. నవరత్నాల పథకం పేరుతో వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వింత నాటకం మొదలుపెట్టారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి నీతికి, నిజాయతీకి నిలువుటద్దమని రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి అన్నారు. బుధవారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోట్ల విజయభాస్కరరెడ్డి 98వ జయంతి సందర్భంగా కోట్ల చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, స్థానిక నాయకులు శివాచారి, సుబ్బగురుమూర్తి, మోహన్‌రావు, మగ్బుల్‌హుసేన్, వాసు, పర్వేజ్, చింతలయ్య, ఓబులేసు, భూపాల్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎంపీ టీజీ వెంకటేశ్, పక్కనే తుగ్గలి నాగేంద్ర

బీసీలు అంటేనే తెదేపా

- రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: బీసీలు అంటేనే తెదేపా అని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ తెదేపాను స్థాపించినప్పటి నుంచి బీసీలు పార్టీకి మద్దతు ఉన్నాయని పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో శాలివాహన సమాఖ్య ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర అధ్యక్షతన ఆత్మీయ సదస్సు నిర్వహించారు. దీనికి టీజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన రైతు రుణమాఫీ పథకాన్ని మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా అమలు చేశారన్నారు. ప్రతిపక్షనేత ఎన్నికల మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ చేతకాదని ఎత్తేశారన్నారు. ఉప ఎన్నికల్లో తెదేపాను అధిక మెజార్టీలో గెలిపించాలన్నారు. రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తెదేపా అధిక మెజార్టీతో గెలవాలన్నారు. మాజీ మంత్రి మారెప్ప మాట్లాడుతూ.. వలసవాదులను ఓడించాలన్నారు. వారు కడప నుంచి ఇక్కడికి వచ్చారన్నారు. వారికి నీతి, నియమం లేదని పదవులు కావాలన్నారు. ఎన్ని పార్టీలైనా మారుతారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ.. శిల్పా సోదరులకు తెదేపా ఏం తక్కువ చేసిందని పార్టీ మారారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, తెదేపా నాయకులు పోతుల సురేశ్, ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. శ్రీశైలం దేవనస్థానం మాజీ ఛైర్మన్ జయచంద్రరెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ పుష్పవతి, జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలతో మమేకం

నంద్యాల, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి అధికంగా మహిళలతో మమేకమవుతూ ప్రయారం సాగిస్తున్నారు. బుధవారం దళితపేట నుంచి రోడ్‌షో ప్రారంభమైంది. దళితపేటలో భారీ ఎత్తున మహిళలు వచ్చారు. వారితో రాఖీలు కట్టించుకుంటూ, సెల్ఫీలు దిగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వైకాపా నాయకుడు శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలు వచ్చి టోపీ పెట్టి శాలువాతో సత్కరించారు. అక్కడి నుంచి చింతరుగు వద్ద నిర్వహించిన సభలో మాట్లాడారు. అనంతరం నడిగడ్డ మీదుగా ప్రచారం సాగింది. జగన్ మోహన్‌రెడ్డి మహిళలు ఉన్న చోట వాహనం నుంచి కిందికి దిగి వారి వద్దకు వెళ్లి పలకరించారు. కొన్నిచోట్ల వైకాపా నాయకులే మహిళలను వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వాహనం దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పర్యటన మధ్యాహ్నం రెండు గంటల వరకూ నడిగడ్డ వరకే సాగింది. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాల వారి ఇళ్లకు వెళ్లి వారిని, రెండురోజుల క్రితం తన పర్యటనలో ఆవు తగిలి గాయపడ్డ మహిళలను పరామర్శించారు.



మాట్లాడుతున్న జగన్, చిత్రంలో శిల్పా సోదరులు

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



టీఎస్‌పీఎస్సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.
చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్థీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.
చివరి తేదీ: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.
పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
చివరి తేదీ: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.
పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిక్స్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.
పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.
పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
చివరి తేదీ: 15 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.
చివరి తేదీ: 9 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000
చివరి తేదీ: *29 ఆగస్టు*
✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ చేయనుంది.
✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) -1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ -1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.
వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men $= 8 \times 32$ women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
$\therefore$ Length of rectangle
$= 2 \times 32 = 64$ cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. $x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220$
$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
$\therefore$ Required sum
$= 42 + 43 + 44 + 45 + 46 = 220$

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
$\therefore$ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. $(840 + 2520)$
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
$\therefore$ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
$\therefore x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, $x > y$

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
$\therefore x = y$

59. I. $9x - 4x = 54.55 + 15.45$
$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
$\therefore x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
$\therefore y = -3$ or -4
Clearly, $x < y$

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 = \boxed{410}$

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 = \boxed{77}$

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
$203 + 99 = \boxed{302}$

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 = \boxed{120}$

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 = \boxed{734}$

Calculations (66 – 70):
$\therefore$ 25% = 75
$\therefore$ 100% $= \frac{75}{25} \times 100 = 300$
$\therefore$ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
$\therefore$ Required answer = 1020

72. $? = \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. $? = \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
$\therefore$ Required answer = 40

75. $? = \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
$\therefore$ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow x + 245 = 325$
$\Rightarrow x = 325 - 245 = 80$

79. $x + 4x + 5x + 60 = 360"$
$\Rightarrow 10x = 300° \Rightarrow x = 30$
$\therefore$ Required difference $= 5x - x$
$= 4x = 4 \times 30 = 120"$

80. On dividing 1740 by 88,
the remainder = 68
$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్


హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2.
- పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: *31 ఆగస్టు*
వెబ్‌సైట్: **careers.ecil.co.in**

హాయ్! బుజ్జీ!!

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

పదసంపద!

- push = తోయు
- మకరం = మొసలి

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?







ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కలలుకన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.డి 2.బి 3.సి 4.ఎ ఎవరు నేను: Problem

మహబూబ్‌నగర్‌లో ఆగస్టు 27న వాల్మీకి(బోయ) వధూవరుల వివాహ పరిచయ వేదిక

వాల్మీకి(బోయ) కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ మహబూబ్‌నగర్‌లో ఆగస్టు 27న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక: వి.వి.కన్వెన్షన్ హాల్, సుభాష్‌నగర్, తెలంగాణ చౌరస్తా, బోయనపల్లి గేట్ రోడ్, మహబూబ్‌నగర్.

ప్రత్యేకతలివీ... : వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 1900/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 17-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-6-72/6, రైల్వేస్టేషన్ రోడ్, తెలంగాణ నాన్ గెజిటడ్ భవన్ ఎదురుగా, తెలంగాణ చౌరస్తా, **మహబూబ్‌నగర్.** ఫోన్స్ : 8008551130, **వరంగల్ :** 8008550132, **కరీంనగర్ :** 8008551132, **కర్నూలు :** 8008551140, **నిజామాబాద్ :** 8008551131, **ఖమ్మం :** 8008550131, **సూర్యాపేట్ :** 9177147543, **హైదరాబాద్ :** 8008529393.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫొటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2**(రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా. 9:30).
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** చల్ల ఉండలు & స్వీట్ పనియారం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** మంగుళూర్ బన్స్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** పాలక్ రాజ్మా కర్రీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్)** - గోవన్ కోకోనట్ కేక్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** పాలకాయలు, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఆచారి రోస్టెడ్ చికెన్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) –** ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - శెనగల బిళ్ళల కర్రీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** తెరియాకి చికెన్, **మ.2.30: చోటా షెఫ్ –** ఎగ్ పకోడి, **సా.5.15: స్నాక్స్ –** టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

SVBC TTD — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **తులసి.**

మా — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. పత్తిలో పైపాటు ఎరువుల యాజమాన్యం
2. మొక్కజొన్నలో చీడపీడల నివారణ
3. పశువుల రవాణాలో జాగ్రత్తలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

ETV ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. తోటపల్లి ఆయకట్టు రైతుల ఆందోళన బాట కాల్వల దీనావస్థపై నిరసనగళం
2. ఊరూర పశుగ్రాస క్షేత్రాలు విశాఖలో ప్రోత్సాహిస్తున్న పశుసంవర్ధకశాఖ

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పాడి పశువులకు కాల్షియం ప్రాధాన్యం



పాల జ్వరంతో నీరసించిన ఆవు

పాడి పశువులకు అవసరమయ్యే స్థూల ధాతువులలో కాల్షియం ముఖ్యమైనది. పశువు శరీరంలో ఉండే కాల్షియంలో 99 శాతం ఎముకలు, దంతాల నిర్మాణంలో ఉంటుంది. పశువుల శరీరంలో కాల్షియం తగ్గితే నీరసించిపోవడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పొదిలి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.బేబిరాణి తెలిపారు.

కాల్షియం పశువు పాల ఉత్పత్తికి, కండరాల సంకోచ, వ్యాకోచాలకు, ఎంజైములు, హార్మోన్లు సక్రమంగా పనిచేయడంలోను, నరాలను ఉత్తేజపరచడంలోను, దెబ్బల నుండి స్రవించే రక్తం గడ్డకట్టడంలోను సహకరిస్తుంది. సాధారణంగా పాడి పశువులకు రోజుకు సుమారు 120 -150 గ్రా. కాల్షియం అందించాల్సి ఉంటుంది.

పచ్చిక బయళ్లలో మేసే, వరిగడ్డి తినే పశువులకు సరిపడా కాల్షియం అందదు. కాయ జాతి పశుగ్రాసాలైన పిల్లిపెసర, అలసంద, జనుము, లూసర్న్ వంటి గ్రాసాలను కనీసం 5-10 కిలోలు మేపినప్పుడు కాల్షియం తోపాటు ఇతర ధాతువులు కూడా అందుతాయి. పశువుల ఆహారంలో కాల్షియం, భాస్వరం ధాతువుల నిష్పత్తి 2:1 ఉంటే అవి సక్రమంగా వినియోగించబడతాయి. పశువుల రక్తంలో, లీటరుకు 80-120 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. రక్తంలో ఉండవలసిన ఈ కాల్షియం మోతాదును భాస్వరం ధాతువుతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. కాల్షియం ధాతువు లోపం వలన పశువులలో వివిధ రకాలైన రుగ్మతలు కనిపిస్తాయి. అధిక పాల ఉత్పత్తి గల పశువుల్లో కాల్షియం లోపిస్తే పాలజ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పశువు నీరసించి ఉంటుంది. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి పశువు చనిపోయే ప్రమాదం ఉంది. కాల్షియం తగ్గితే పశువుకు ఇంట్రావీనస్ కాల్షియం ఇంజక్షన్లు ఇవ్వాలి. దాణాలో ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50-75 గ్రాములు కలిపి ఇవ్వాలి. **– న్యూస్‌టుడే, పొదిలి**

కనకాంబరానికి పురుగుల బెడద



తూర్పు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, తదితర జిల్లాల్లో పూలసాగు ఎక్కువ. కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

అడవిలో ఆగిన పులికనుమ

- అటవీ అనుమతులకు ఎదురుచూపులు
- తొలగని రైల్వే అడ్డంకులు
- వచ్చే ఖరీఫ్‌లోనూ సాగునీరు ప్రశ్నార్థకమే
- అనుమతులు వస్తేనే ఆయకట్టు సస్యశ్యామలం



పులికనుమ ఆనకట్ట

మెట్ట భూములకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేసేందుకు చేపడుతున్న ప్రాజెక్టులు శాఖల మధ్య సమన్వయం లేక పూర్తవడం లేదు. దీంతో అప్పటి వరకు పెట్టిన కోట్ల రూపాయల నిధులు నిష్ఫలవమవుతున్నాయి. ఆలస్యం అయ్యే కొద్ది అంచనాలు పెరిగిపోతూ ప్రభుత్వం భారం ఎక్కువ అవుతోంది. అలాగే ఏళ్లు గడుస్తుండడంతో సాగునీరు అందక రైతుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి. ప్రస్తుతం పులికనుమ ఎత్తిపోతల పథకం పరిస్థితి ఇలాగే ఉంది. అటవీశాఖ అనుమతులు లేక కాలువల పనులు ముందుకు సాగడం లేదు. ఇదివరకే రూ.230 కోట్ల నిధులు ఖర్చు చేసినా ఇప్పటి వరకు చుక్క సాగునీరు ఇవ్వలేదు. వచ్చే ఖరీఫ్‌కు కూడా ఇవ్వలేని పరిస్థితి. తుంగభద్ర దిగువ కాలువ(ఎల్‌ఎల్‌సీ)కు తుంగభద్ర జలాశయం నుంచి 24 టీఎంసీల నీటి వాటా ఉంది. జిల్లాలోని ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో ఖరీఫ్, రబీలో 1.51 లక్షల ఎకరాలకు సాగు నీరు అందాలి. మూడేళ్ల నుంచి నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, జలాశయంలో పూడిక చేరి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో ఎల్లెల్సీ నీటి వాటా కేవలం 15 టీఎంసీలకు మించడం లేదు. దీనికి తోడు ఎగువ కర్ణాటక రైతుల జల చౌర్యం కారణంగా మరో నాలుగైదు టీఎంసీల నీటిని కోల్పోవాల్సి వస్తోంది. ఫలితంగా ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు ప్రాంతాల్లో చివరి ఆయకట్టు ఎళ్ల తరబడి బీడుగా ఉంచే దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయకట్టుకు నీటిని అందించి స్థిరీకరించేందుకు తుంగభద్ర నుంచి వరద నీటిని నిల్వ చేసి ఎల్లెల్సీ కాలువకు మళ్లించాలని 2008లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పులికనుమ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. రూ.261.19 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో మూడేళ్లలో పనులు పూర్తి చేసి 26,400 ఎకరాలకు సాగునీరు అందివ్వాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకొంది.

- న్యూస్‌టుడే,పెద్దకడబూరు,

ప్రాజెక్టు పనులు ప్రారంభించిన మూడేళ్లలో పూర్తి చేసి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనేది లక్ష్యం. అయితే పనులు మొదలుపెట్టి తొమ్మిదేళ్లు దాటింది. అయినా పనులు పూర్తి కాలేదు. నది వద్ద పంప్‌హౌస్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. విద్యుత్తు లైన్ పనులు పూర్తవలేదు. దేవరబెట్ట స్టేజ్-2 పంప్‌హౌస్ వద్ద సిమెంటు లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి. జలాశయంలోకి నీటిని పంపే వెల్ పనులు మందకొండిగా సాగుతున్నాయి. ఈ పథకం పనులు 87.6 శాతం పూర్తి చేసిన అధికారులు సుమారు రూ. 230 కోట్లు ఖర్చు చేశారు. పెద్దకడబూరు, కోసిగి కొండల మధ్య కట్టకట్టి జలాశయం నిర్మాణం పూర్తి చేశారు. జలాశయం నుంచి బాపులదొడ్డి వరకు ప్రధాన కాలువ నిర్మించారు. తుంగభద్ర నుంచి పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయి. జలాశయం నుంచి పెద్దతుంబళం సమీపంలో ఎల్లెల్సీ ప్రధాన కాల్వను కలిపే ప్రధాన కాలువను పెద్దతుంబళం సమీపంలో అటవీశాఖకు చెందిన 4.88 హెక్టార్లలో నిర్మించాల్సి ఉంది.



నిర్మిస్తున్న వెల్



అటవీప్రాంతం వద్ద నిలిచిన ప్రధాన కాలువ పనులు

ఈ భూముల్లో పనులు చేసేందుకు కేంద్ర అటవీశాఖ అనుమతులు రాలేదు. దీంతో పనులు ఆగిపోయి. పరిస్థితి ఇలా ఉంటే. ఈ పనులను పర్యవేక్షించే గురురాఘవేంద్ర ప్రాజెక్టు అధికారులు ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేసి ప్రస్తుత ఖరీఫ్‌లో 26.400 ఎకరాలకు సాగునీరు ఇస్తామంటున్నారు. ఇందులో వారు ఎంత వరకు సఫలీకృతమవుతారో వేచి చూడాలి.

పులికనుమ ప్రాజెక్టు స్వరూపం

ప్రాజెక్టు పేరు	-	పులికనుమ ఎత్తిపోతల పథకం
వెచ్చించిన వ్యయం	-	రూ.261.19 కోట్లు
నీటి నిలువ సామర్థ్యం	-	1.232 టీఎంసీలు
ఆయకట్టు	-	26,400 ఎకరాలు
ఇప్పటి వరకు చేసిన ఖర్చు	-	రూ.230 కోట్లు
పూర్తయిన పనులు	-	87.6 శాతం
లక్ష్యం	-	2017-18లో సాగునీరు ఇవ్వడం

వేధిస్తున్న సమస్యలు...

- పులికనుమ ప్రాజెక్టు పూర్తి కావాలంటే అటవీశాఖకు చెందిన 4.88 హెక్టార్లలో కాలువ తవ్వకానికి అనుమతులు రావాలి. ఈ అనుమతుల కోసం రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. అయితే వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. గతేడాది రాష్ట్ర కార్మికశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రాజెక్టు సందర్శించి రావాల్సిన నిధులు, అటవీశాఖ అనుమతులు తెప్పించి, నిర్మాణం పూర్తి చేసి ఈ ఏడాది ఖరీఫ్‌కు సాగు నీరు అందిస్తామన్నారు.
- జలాశయం నుంచి ఎల్లెల్సీ కాలువ వరకు నిర్మించే ప్రధాన కాలువ ముంబై, చెన్నై వయా రాయచూరు రహదారి, ఆదోని రైల్వేలైన్ దాటుకొని గవిగట్టు సమీపం వరకు వెళ్లాలి. ఇందుకు రైల్వే లైన్ కింద నుంచి నిర్మించేందుకు ఆ శాఖ అనుమతులు రావాల్సి ఉంది.
- తుంగభద్ర నది నుంచి నీటిని ఎత్తి పోయాలంటే 4.16 ఎండబ్ల్యూ విద్యుత్తు అవసరం. ఇందుకు ట్రాన్స్‌కో నుంచి అనుమతులు కూడా రావాల్సి ఉంది.

పీసీసీఎఫ్ అనుమతులు రావాలి

-నారాయణస్వామి, గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఈఈ

పులికనుమ ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్మాణ పనులు కొంత అటవీశాఖ భూభాగంలో నిర్మించాల్సి ఉంది. ఇందుకు కేంద్ర అటవీశాఖ నుంచి అనుమతుల కోసం నివేదించాం. పరిశీలించాల్సిందిగా పేర్కొంటూ వారు పీసీసీఎఫ్(ప్రిన్సిపల్ ఛీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్)కు ఉత్తర్వులు జారీ చేశారు. వారి నివేధికల అనంతరం అనుమతులు రావాల్సి ఉంటుంది. వచ్చిన వెంటనే ప్రధాన కాలువ నిర్మాణం ప్రారంభిస్తాం.

చిత్రాలకు ఆహ్వానం



చిత్రం మధురానుభూతుల తీపి జ్ఞాపకం. ఆ జ్ఞాపకాన్ని పదికాలాల పాటు మనం పదిలంగా దాచుకుంటాం. చాలామందికి ఏది కన్పించినా చిత్రాలు తీసే అలవాటు ఉంటుంది. స్మార్ట్ ఫోన్లు వచ్చాక అందరూ ఫొటోగ్రాఫర్లయ్యారు. ప్రతి సందర్భాన్నీ బంధిస్తున్నారు. ఇలా ఎన్నో చిత్రాలను తీసి ఉంటారు. వాటిల్లో సామాజిక కోణం, ప్రకృతి రమణీయ దృశ్యాలు ఉండనే ఉంటాయి. మేలైనవి ఎంపిక చేసి మా వాట్సప్ నంబరుకు మీ పేరు, చిరునామాతో సహా పంపండి. ఈనెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసిన ఉత్తమ చిత్రాలను 'ఈనాడు'లో ప్రచురిస్తాం. ఇంకెందుకు ఆలస్యం మీ స్మార్ట్ ఫోన్, కెమెరాల్లో దాగి ఉన్న చిత్రాలను వెతకండి.. మాకు పంపండి.

మా వాట్సప్ నంబరు: 9866772026

మహానందీశునికి పూజలు



మహానందిలో దర్శనానంతరం బయటకొస్తున్న ఎమ్మెల్యే జయరామ్

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రానికి బుధవారం ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ దైవ దర్శనానికి వచ్చారు. క్షేత్రంలోని కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లకు పూజలు చేశారు. దర్శనానంతరం పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ప్రొటోకాల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎస్.శ్రీనివాసులు స్వాగతం పలికారు.

తుంగభద్రకు నీటి విడుదల

- కలెక్టర్ సత్యనారాయణ

సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా తాగునీటి అవసరాలకు తుంగభద్ర జలాశయం నుంచి నీటిని తుంగభద్ర బోర్డు విడుదల చేసినట్లు కలెక్టర్ ఎస్.సత్యనారాయణ బుధవారం తెలిపారు. జలాశయం నుంచి నదికి ఈ నీరు విడుదల చేశారని ఆయన వెల్లడిచారు. కర్నూలు నగరంతోపాటు, కోడుమూరు, గూడూరు తదితర ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ నీరు వినియోగించుకోనున్నామన్నారు.

కమిషనరేట్‌కు 33 మంది విద్యార్హత పత్రాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నాన్ ఐసీఏఆర్ విశ్వవిద్యాలయాల్లో అగ్రికల్చర్ బీఎస్సీ చదివిన మండల వ్యవసాయాధికారుల విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేసి వాటిని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్‌కు పంపినట్లు వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ బుధవారం తెలిపారు. 33 మంది ఏవోలకు సంబంధించి ఇంటర్, బీఎస్సీ మార్కుల మెమోలు, ప్రొవిజనల్లు ఇందులో ఉన్నాయన్నారు.